తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల    కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
26 జులై 2025
పేజీలు : 8
Follow :



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దె దింపుతాం

## అభివృద్ధి చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడే : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత మాటలు,హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆయన శుక్రవారం కామారెడ్డి మీదుగా లింగంపేట్ కు వెళ్లారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి లింగంపేట్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత నాయకుడు మాజీ ఎంపీపీ ముదాం సాయిలును ఎప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ నాయకులు పోలీసోళ్లతోటి బట్టలు ఊడదీయించి అవమానపరిచారని ఇది క్షమించరాని విషయమన్నారు.ఇది ఒక్క సాయిలుకు జరిగిన అవమానం కాదని తెలంగాణ రాష్ట్ర దళిత, ఉద్యమ బిడ్డలందరికి జరిగిన అవమానమని భావించి కెసిఆర్ సైన్యం లింగంపేట్ కు తరలివచ్చి అంబేద్కర్ సాక్షిగా ముదాం సాయిలుకు జరిగిన అవమానం జరిగిన ప్రాంతంలోనే అతనికి శాలువ కప్పి సన్మానించామన్నారు. ఈ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని ఈ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దె దింపుతామన్నారు. బోధించు సమీకరించు పోరాడు అనే అంబేద్కర్ చెప్పిన మాటల ప్రకారంగా మన నాయకుడు కెసిఆర్ ఒక్కడే పట్టించుకొని 14 సంవత్సరాల నిర్వీర్య పోరాటం చేసి ఎత్తిన జెండ దించకుండా కొట్లాడితేనె బాబా సాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ వచ్చిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్ నడిబొడ్డున మిగతా 9లో

## ఆత్మగౌరవ గర్జన సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

కేటీఆర్,మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డిలను సన్మానించిన నాగిరెడ్డిపేట్ మండల టిఆర్ఎస్ నాయకులు 9







## పారిశుద్ధ్య పనులను మరింత మెరుగు పర్చాలి

- కరీంనగర్ నగరపాలక సంస్థ లో సానిటేషన్, టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం
- కరీంనగర్ నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

9

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### నిజామాబాద్ కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



బోధన్, జూలై 25 ( జనంసాక్షి ) :
మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సాలూర, బోధన్ పట్టణాల్లో రేషన్ కార్డులో పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను మిగతా 9లో

## మండల విద్యాధికారులను సన్మానించిన ఉపాధ్యాయులు



**వేములవాడ (గ్రామీణం, జూలై 25 (జనంసాక్షి) :** వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించారు. సమావేశానంతరం ఉపాధ్యాయులు వేములవాడ అర్బన్, రూరల్ మండల విద్యాధికారులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందం, లోకిని కిషన్, అర్బన్ మండల విద్యాధికారిగా సేవలందించిన బన్నాజీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పబ్బర్తి రాజారత్నం, చీట్నేని శ్రీకాంత్ రావు, బూర సదానందం, ఉపాధ్యాయులు పులి రామ్ గోపాల్ గౌడ్, వికృతి లక్ష్మీనారాయణ గౌడ్, కమలాకర్, గడప మధుకర్, రమేష్ పాల్గొన్నారు.

## వేములవాడ గ్రామీణ కురుమ సంఘం ఎన్నిక



**వేములవాడ (గ్రామీణం, జూలై 25 (జనంసాక్షి):** వేములవాడ గ్రామీణ మండలం కురుమ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు మాజీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి తెలిపారు. నూతన అధ్యక్షునిగా దానె తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఎగుర్ల రాజు, ప్రధాన కార్యదర్శి గుంటి వంశీకృష్ణ, సహాయ కార్యదర్శి మల్లేశం, కోశాధికారి బాలకిషన్, సలహాదారు కోరె తిరుపతి, కార్యనిర్వాహక సభ్యులు ఒల్లెం నాగరాజు, జక్కుల తిరుపతి, ఎగుర్ల రాజు, గుంటి కనకయ్య, బైరి హనుమయ్య, ముత్తా రజిత, ఇరుమళ్ళ పవిత్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సంఘం అభివృద్ధి తో పాటుగా, ఐక్యంగా ఉండి సంఘ సభ్యులు రాజకీయాలలో తమదైన ప్రత్యేకత చాటేలా ముందుకు సాగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు, రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి



**పెద్ద కొడప్గల్ జూలై 25 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ సూచించారు. శుక్రవారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు మంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉన్నారు.

## వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఆర్మూర్ జులై25 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని అధికారులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. కుటుంబంలోని సభ్యుల పేరు మీద మొక్కలను నాటి వారికి అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్, జూలై 25 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర, బోధన్ మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం



ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, తహశీల్దార్ విఠల్, ఆర్ఐ గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మందర్న మండల అధ్యక్షులు మందర్న రవి, సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, అల్లె రమేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉద్యానశాఖ ద్వారా కూరగాయల రైతులకు ఊతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి) :** కూరగాయల ధరలు ఆకాశాన్నంటుండడంతో వినియోగదారుల ఆర్థిక అంచనాలు తారుమారవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే వానాకాలం యాసంగి రెండు సీజన్లలో కలిపి ఏడాదికి 550 ఎకరాల్లో నారును ఉచితంగా అందించాలని అధికారులు నిర్ణయించారు.జిల్లాలో ప్రస్తుత సీజన్లో 300 ఎకరాల్లో కూరగాయలను పండిస్తున్నారు. ఈ సాగును విస్తరించేందుకు మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం కింద 2025- 2026 సంవత్సరానికి గాను హైబ్రిడ్ కూరగాయలనారు ఉచితంగా ఇవ్వనున్నారు. జిల్లాలో మిర్చి టమాట వంకాయ సాగు చేసేం దుకు ముందుకు వచ్చే రైతులకు రాయితీపై నారు అందించనున్నా రు.టమాట వంకాయ ఎకరానికి 8000 మొక్కలు అవసరం కాక మిర్చి వాటికి 6500 మొక్కలు రాయితీ రూపంలో అందిస్తూ ఉన్నారు. జీడిమెట్ల సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ నర్సరీలో పెంచుతునారు. నెలరోజుల తర్వాత రైతులు తామే స్వయంగా జీడిమెట్ల వెళ్లి నారును తీసుకోవాలి.రైతులు నారు తెచ్చుకొని పొలంలో నాటుకున్న తర్వాత ఉద్యాన అధికారి తనిఖీ చేయడం జరుగుతుంది.నెల ముందే దరఖాస్తు చేసుకోవాలి.ఉచిత నారు రాయితీ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న తరుణం లో ఇపట్టి వరకు 31 ఎకరాలకు ఇండెంట్ పెట్టడం జరిగింది. సాగు చేసే నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలి మొత్తంగా ఈ సీజన్లో 200 ఎకరాలకు సరఫరా చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు 31 ఎకరాలకు సంబంధించి 17 మంది రైతులే అర్జీ పెట్టారు.రైతులు ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం ఉల్లి పంటకు సైతం జిల్లాలో రాయితీని ఇవ్వడం జరుగుతుంది.ఎకరానికి 8000 చొప్పున ఉల్లి వేసిన రైతులకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి వానకాలంలో వేసిన రైతులు, యాసంగి లో వేసుకునే రైతులు కూడా ముందుగా మీ ఉద్యాన అధికారి దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలి.కూరగాయల పందిరికి కూడా రాయితీ.జిల్లాలో తీగ జాతి కూంగాయలు సాగు చేసే రైతులకు కూడా ఉద్యాన శాఖ ద్వారా పందిరి కి రాయితీ ఉంది. ఒక్క యూనిట్ ఆరెకరం కాగా 50,000 వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. జిల్లాకు 50 యూనిట్ టార్గెట్ ఇవ్వగా ఇప్పటి వరకు 10 యూనిట్లు కు రైతులు దరఖాస్తు చేసుకున్నారు.మల్చింగ్ సాగుకు కూడా రాయితీ ఎకరానికి 8000 చొప్పున ఒక రైతుకి గరిష్టంగా రెండు ఎకరాల వరకు రాయితీ అందించడం జరుగుతుంది. మల్చింగ్ వేసిన రైతుల పొలంను ఉద్యాన అధికారి తనికి చేసినపుడు ఆధార్ కార్డు పట్టపాస్ బుక్ బ్యాంకు అకౌంట్ తో పాటు మల్చింగ్ కొన్న జీఎస్టీ బిల్లును ఇవ్వాలి. 300 ఎకరాలు టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 120 ఎకరాలు రైతులు దరఖాస్తు చేసుకున్నారు.ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా కల్పిస్తున్న రైతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతి కోరారు.కూరగాయలు ఉల్లినారును,మల్చింగ్ ,పందిరి సాగు పైన రాయితీలను అందించనుంది ఈ అవకాశాన్ని రైతులు పూర్తి వివరాలకు 897 7714030, 8977714029 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

# ఎస్టి కులాల వారికి ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభం

**ముత్తారం జూలై 25(జనంసాక్షి) :** ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన 21 మంది ఎస్టి కులాల వారికి ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించామని తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్టి కులాల వారికి ప్రారంభించిన ఆధార్ నమోదు ప్రక్రియను తహశీల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పారుపల్లిలోని 25 మంది చెంచు కుటుంబాలకు ఆధార్ కార్డు,రేషన్ కార్డులు లేవని, దీంతో వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పటికీ అందడం లేదని, ఇటీవల కలెక్టర్ కోయ శ్రీ హర్ష పారుపల్లి గ్రామాన్ని సందర్శించగా ఎస్టి కులాల వారు వారి పరిస్థితిని తెలియజేశారని చెప్పారు.వెంటనే స్పందించిన కలెక్టర్ గ్రామంలోని ఆధార్,రేషన్ కార్డు లేని వారిని గుర్తించి,వారికి ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని,గత వారం రోజులుగా గ్రామంలోని ఆధార్, రేషన్ కార్డులు,ఎలాంటి గుర్తింపు కార్డు లేని వారిని గుర్తించి,వారికి బర్త్ సర్టిఫికేట్లతోపాటు ఆధార్, రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# భరోసా కేంద్రంతో బాధితులకు అండుబాటులో ఉంటాం

- **పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :**బాధిత మహిళలకు, పిల్లలకు సహాయం మెరుగైన సేవలు అందిస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో భరోసా కేంద్రంలో నమోదైన పోక్సో, అత్యాచార కేసులలో ఏడు మంది బాధిత పిల్లలకు, మహిళలకు భరోసా కేంద్రం తరపున చెక్కులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు మనో–ధైర్యం, న్యాయం అందించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి. ఈ రోజు బాధిత మహిళలకు మరియు పిల్లలకు ఆర్థిక సాయం కోసం భరోసా కేంద్రం తరపున చెక్కులు అందజేయడం ద్వారా వారి పునర్వాసానికి మనదైన తోడ్పాటు అందించినందుకు సంతృప్తిగా ఉంది. ప్రతీ మహిళాలు, పిల్లలు భద్రతగా, గౌరవంగా జీవించాలన్నదే మా అభిలాష భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం అని తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్



(అడ్మిన్) బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో–ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ దయాణ గీతిక మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పుష్పావతి మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్లు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువులోకి నీళ్లు రావడం లేదు





- **కాలవలో పేరుక్కుపోయిన చెట్లను తొలగించడం లేదంటూ రైతుల ఆగ్రహం**
- **పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

**గంభీరావుపేట జులై 25( జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు కింది ఆయకట్టు సింగసముద్రం పెద్ద కాలువ లో పేరుకుపోయిన ముళ్ళ పొదలు గురించి చాలా సార్లు జనం సాక్షి పత్రిక రైతులు పత్రిక ప్రచురించింది కానీ అధికారులు పట్టించుకోవడం లేదు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దానితోపాటు ఆలుమొగల చెరువు లోకి ముస్తఫానగర్ శివారు నుండి నీరు వచ్చే ప్రధాన కాలువ (బోధర్) చెట్లతో కొరుక్కుపోయింది మరమత్తుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయాలని సంబంధిత అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగింది కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని వేల ఏకరాలకు సాగునీటిని ఈ ప్రధాన కాలువ అందిస్తోంది చింతలచెరువు నుండి ఆలుమగలు చెరువులోకి నీరు వచ్చే ప్రధాన కాలువకు అడ్డుగా ఉన్నటువంటి పైపులను తొలగించాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని రైతులు తెలిపారు వర్షాలు కురుస్తున్న చెరువులోకి నీళ్లు రాకపోవడంతో రైతులు దిగులు చెందుతూ తాము ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కాలువలో పేరుకుపోయిన చెట్లను తొలగించి చెరువులోకి నీళ్లు వచ్చేలా అధికారులు తక్షణమే చూసి మరమత్తులు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## అంశాలపై అధికారులతో సమావేశం

- **అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్**



**రామగుండం, (జనంసాక్షి):** అంతర్గాం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల అంశాలపై స్థానిక తాసిల్దార్ తూం రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంతర్గాం తహసిల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి ట్రాక్టర్ ఇసుక రు 1000. మేస్త్రీలు. సెంట్రింగ్ కార్మికులకు ప్రతి చదరపు అడుగుకు తీసుకోవాల్సిన రుసుము ఇటుక బట్టీలు ప్రతి ఇటుకకు 5.250 మాత్రమే తీసుకోవాలని.పంచాయతీ కార్యదర్శులు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు గుర్తింపు కార్డులను అందజేయాలనీ.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ రవాణా కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి మండల ప్రజాపరిషత్ అధికారి బైరి వేణుమాధవ్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, ఇంద్రమ్మ ఇండ్ల హౌసింగ్ ఏఈ సంజయ్ చారి ,వివిధ శాఖల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సీజనల్ డిసీజెస్‌పై

## డాక్టర్ సింధుజ విద్యార్థులకు సూచనలు

- **జూనియర్ కాలేజ్ మోడల్ స్కూల్ సందర్శించిన ఎమ్మార్వో**



**కథలాపూర్,జులై 25,(జనంసాక్షి) :** కథలాపూర్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. సింధూజ ఆధ్వర్యలో కథలాపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ, మోడల్ స్కూల్ హాస్టల్‌లను సందర్శించి విద్యార్థులకు సీజనల్ డిసీజెస్, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్య విద్యను అందించనైనది. కథలాపూర్ తహసీల్దారు వినోద్ తో హాస్టల్ గదులు, వంటగది, స్టోర్ రూమ్, బాత్ రూమ్ లు తనిఖీ చేసి వార్డెన్ కి తగు సూచనలు అందించనైనది.ఇట్టి కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అభిషేక్, ఏ.ఎన్. ఎం. శిరీష, ఆశా కార్యకర్త దేవిక, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత, జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ అచ్యుత్ రాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**వీణవంక జులై 25 (జనంసాక్షి):** వీణవంక మండల ప్రజల భద్రతే పోలీస్ శాఖ ధ్యేయమని ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో డాగ్ స్క్వాడ్ పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక తనిఖీలు కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలు కిరణ సముదాయాలు,హొటల్లు,పాన్ షాపులు,బేకరీలు,లాంటి పరిసరాలలో నార్కోటిక్ తనిఖీలు చేపట్టారు.డ్రగ్స్ లేదా నిషేధిత పదార్థాల వాసన లేదా ఉనికి ఉంటే,మైకి డాగ్ స్క్వాడ్ ద్వారా వెంటనే గుర్తించగలమని ఎస్ఐ తిరుపతి తెలిపారు.చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.ఎలాంటి మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ కార్యకలాపాలు జరిగితే,పోలీస్ శాఖ ద్వారా కఠినంగా శిక్షిస్తామని అన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల రక్షణ కోసం గస్తీలు,తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ ట్రైనర్ మురళి,పోలీస్ సిబ్బంది రఘుపతి రెడ్డి,ప్రణయ్ పాల్గొన్నారు.

### భారీ వర్షాల కారణంగా

## ఎస్పీ అధికారులకు సూచనలు



**గాంధారి జూలై 25 (జనంసాక్షి) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, గాంధారి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు పాటించాల్సిన కీలక సూచనలను ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. పాత వంతెనలు, వాటర్ ఫాల్స్, జలపాతాలు వద్దకు వెళ్లకూడదని సూచించారు. వర్షాల కారణంగా వంతెనలు బలహీనపడి ఒక్కసారిగా కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే, తడిసిన రాళ్లపై నడిచేటప్పుడు జారిపడి గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. ప్రమాదకరమైన ప్రాంతాల్లో సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన ప్రజలకు సలహా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గాంధారి మండల ప్రజలు ఈ సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా ఉండాలని ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు.

## పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగించాలి



**సదాశివనగర్ జూలై 25 (జనంసాక్షి):** పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగించాలని మండల పంచా యతీ అధికారి సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివ నగర్ మండలం మర్కల్ గ్రామ పంచాయతీని ఆయన సందర్శించారు .గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. శానిటేషన్ కార్యక్రమాలను పగడబందీగా చేపట్టాలన్నారు . మంచి నీటిని సరఫరా చేసే పైపు లైను లీకేజీలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి తగు సూచనలు చేశారు. తాగునీటి పైప్ లైన్‌లో లీకేజీలు గుర్తిస్తే వెంటనే అదే రోజు మర మ్మత్తులు చేసి లీకేజీ కాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి స్రవంతికి సూచించారు. డ్రైనేజీలను శుభ్రం చేసి ఎప్పటి కప్పుడు చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని చెప్పారు.

### ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక

## తనిఖీ 2024-25 ఆర్థిక సంవత్సరం



**ముస్తాబాద్ జూలై 25 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోలచులు ఆధ్వర్యంలో ప్రజావేదిక జరిగింది మండల పరిషత్ ద్వారా జరిగిన ఐదు కోట్ల 35 లక్షల పనులకు పంచాయతీరాజ్ ద్వారా జరిగిన రెండు కోట్ల 47 లక్షల పనులకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపినారు. ఇందులో మండలంలోని 22 గ్రామాలలో వారం రోజులపాటు గ్రామాలలో జరిగిన పనిలను తనిఖీ చేసి అట్టి వివరములు ప్రజా వేదికలో సంబంధిత డిఆర్పీలు చదివి వినిపించారు. ఇట్టి నివేదికలో క్షేత్రస్థాయి పనులలో క్షేత్ర స్థాయి సిబ్బందికి డిఆర్డిఓ శేషాద్రి గారు మండల మొత్తంలో 17,500 రికవరీలు 3000 రూపాయలు పెనాల్టీలు విధించారు.. గత సంవత్సరం వనమహోత్సవం నాటిన మొక్కలను 100% సంరక్షించాలని తెలిపారు ఇందులో ఎస్ ఆర్ పి బాలు ఎస్టిఎం సాయి జ్ఞానేందర్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ రామారావు అరుణ్ రాకేష్ ఎంపీడీవోలు లచ్చాలు మరియు బీరయ్య గార్లు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



**గంభీరావుపేట జూలై 25 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి వీధి కుక్కలు ఓ బాలుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరి చాయి. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. అనంతరం వీధి కుక్కల నియంత్రణపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ బాలుడి కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించినా పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రతిరోజూ వీధి కుక్కల దాడులలో అనేక మంది చిన్నారులు, ప్రజలు గాయాలపాలవుతున్న తరుణంలో అధికారులు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆందోళన వద్దు..అందుబాటులో యూరియా.!

- **సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 800 బస్తాల యూరియా నిల్వ ఉందని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అవసరం ఉన్న రైతులు మాత్రమే పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి తీసుకువెళ్లాల్సిందిగా కోరారు. రైతులు యూరియా నిల్వ చేసుకోవద్దని.. రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## నిజాంసాగర్ పోలీస్ అన్నలు బేష్



**నిజాంసాగర్ జూలై 25 (జనంసాక్షి) :** ఒంటరి మహిళ నిస్సహాయ స్థితిలో నిజాంసాగర్ మండల కేంద్రంలో విధులపై తిరుగుతుండడంతో నిజం సాగర్ పోలీస్ సిబ్బంది గుర్తించి ఒంటరి మహిళలకు సేఫ్టీ హెూమ్‌కు తరలించారు. నిజంసాగర్ ఎస్ఐ శివకుమార్ మానవతా దృక్పథంతో స్పందించి ఒక మతిస్థిమితం లేని మహిళ నిజంసాగర్ విధులలో తిరుగుతుండగా గుర్తించి ఆమె భద్రత దృష్ట్యా కామారెడ్డి జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించి శుక్రవారం నాడు హైదరాబాదులోని మానసిక వికలాంగుల హెూమ్ షామీర్ పేట కు తరలించినట్లు తెలిపారు. నిజంసాగర్ పోలీస్‌లను పలువురు భేష్ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి హెల్త్ డిపార్ట్మెంట్ లలిత ,సంగీత




**కామారెడ్డిజూలై 25 (జనంసాక్షి) :** జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజలు నీటిని నిల్వ ఉంచుకోకూడదని ప్రతి ఒక్కరూ ఇంటి పరిశుభ్రతగా ఉంచుకోవాలని హెల్త్ డిపార్ట్మెంట్ లలిత సంగీత అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సునందతో కలిసి గ్రామంలో పర్యటించి నీటి నిల్వలు ఉన్నచోట ఆయిల్ బాల్ వేయించడం జరిగింది .ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నామని హెల్త్ డిపార్ట్మెంట్ లలిత సంగీత తెలిపారు. సరైన జాగ్రత్తలు పాటిస్తూ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి పదిమందిలో నలుగురికి జలుబు ఇద్దరు జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వైరల్ జ్వరాలు ఆకస్మాత్తుగా వచ్చి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి వల్ల నొప్పులు మధ్య నిస్సత్వంగా మారిపోతారు. కొందరిలో ఒంటిపై దద్దుర్లు వాంతులు అరుదుగా విరోచనాలు కనిపిస్తాయి. మరి కొందరిలో జబ్బులు వంటి లక్షణాలు ఏవి లేకుండానే జ్వరాలు వస్తాయి .వైరల్ ఫీవర్ కొందరికి వస్తాయని హెల్త్ డిపార్ట్మెంట్ లలిత సంగీత తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు నీటిని నిల్వ ఉంచకూడదని పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలని ప్రతి ఒక్కరు గోరు వెచ్చని నీరు తాగాలని వారు ఇంటింటికి వెళ్లి అవగాహన సదస్సుతోపాటు వివిధ వ్యాధులపై అవగాహన అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారు అన్నారు .వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. కలుషిత నీరు ఆహారం తీసుకున్నప్పుడు వైరల్ ఫీవర్ వస్తుంది. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ప్రధానంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సునంద హెల్త్ డిపార్ట్మెంట్ లలితా సంగీత ఆశ వర్కర్లు సుజాత సరస్వతి రాదా శోభ పాల్గొన్నారు.

## ఐటిఐ ఏటీసీ రెండవ విడత అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన శిక్షణ శాఖ వారి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో ఐటిఐ ఏటీసీ అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్‌లలో ఉచితంగా అడ్మిషన్ పొంది వివిధ అదునాతనమైన పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2025,26,27 విద్యా సంవత్సరానికి గాను రెండవ దశ :అడ్మిషన్లకు ధరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుండి 31 వరకు అడ్మి షన్లు జరుగుతాయని, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంఐ.టి.ఐఏటిసి తాడ్వాయి ప్రిన్సిపాల్ జి. కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 14 సం. పైబడిన అభ్యర్థులు అర్హులని, అడ్మిషన్లుకు వయస్సు పరిమితులు లేవని నోటిఫికేషన్, వివిధ కోర్సుల విద్యార్హతలకు website: https://iti.telangana.gov.in చూడాలని సూచించారు. ఐటిఐ ఏ టి సి లలో సీట్లకి కొత్త అభ్యర్థులు పైన తెలిపిన వెబ్ సైట్లో రిజిస్టర్ చేసుకుని ఐటిఐ ఏటిసి కోర్సుల ప్రతిపాధికన వెబ్ ఆప్షన్స్ పెట్టి అన్నీ ఒరిజినల్ సర్టిఫికేట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ వెబ్ ఆప్షన్స్ ఆధారంగా సీట్లు కేటాయించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ ఏటిసి తాడ్వాయిలో దాదాపుగా ఆరు అధునాతనమైన ట్రేడ్స్ ఉన్నాయని. కోర్సుల వివరాలు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్,ఆర్టీసీయన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫైయర్ , అడ్వాన్స్ సిఎన్సి మేషినింగ్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో దాదాపుగా 172 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ పదవ తరగతి మేమో ప్రకారం పేరు, పుట్టిన తేదీ ఆధార్ కార్డులలో ఉండేలా చూసుకుని ధరఖాస్తును సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ ఐటిఐ ఏటిసి తాడ్వాయి కార్యాలయము అధికారులను సంప్రదించాలని తెలిపారు. 9705255551 సంప్రదించాలన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఏబీవీపీ నిజామాబాద్ విభాగ్ కన్వీనర్ క్రైరి అన్నారు. ఏబీవీపీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్స్‌లను విడుదల చేయాలని, రాష్ట్రంలో చదువుకొనే పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేకపోవడం నిజంగా బాధాకరం అన్నారు. పేరుకేమో ప్రభుత్వ కళాశాల కానీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక వాళ్ల చేతుల్లో నుండి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి .విద్యార్థులకు స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్షిప్‌లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం తో విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. స్కాలర్షిప్ అందని కారణంగా విద్యార్థులు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు , మెమోలు తీసుకోలేక, వారి పై చదువులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని వారు తెలియజేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల వద్ద కొన్ని కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పరిస్థితిని అరికట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను మరియు మెస్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, దత్తు, సంజయ్, అల్తాఫ్, కాజా శ్రీకాంత్ విగ్నేష్ నితిన్ హర్షిత్ కృష్ణ రవికాంత్ అక్షయ్ అజార్ యోగేష్, శ్రావణి, కావ్య, సాత్విక, సంజన, పాల్గొన్నారు.

## క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో డేటా సైన్స్ కోర్స్




**ఆర్మూర్, జూలై 25 ( జనంసాక్షి):**
క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,ఆర్మూర్‌కి జేఎన్టీయూ యూనివర్సిటీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( డేటా సైన్స్) కొత్త కోర్సు కు 2025- 26 విద్యా సంవత్సరం నుండి అనుమతి లభించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ అల్జాపూర్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం టిజి ఏప్సెట్-2025 కౌన్సిలింగ్‌లో అందుబాటులో ఉందని తెలియజేశారు. ఇట్టి సదా అవకాశాన్ని ఇంజనీరింగ్‌లో చేరాలనుకున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దూప దీప నైవేద్య అర్చకుల వేతనం పెంచాలి

- హెల్త్ కార్డు మంజూరు చేయాలి
- జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ



**గంభీరావుపేట జూలై 25 (జనంసాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా లోకం సుభిక్షంగా ఉండాలిఅని వర్షాలు పడాలని సంకల్పించిన యాగం పరిపూర్ణమై యాగ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడ్డాయని అదంతా మూడు రోజులు జరిగిన యాగ ఫలితం, ధూప దీప నైవేద్య అర్చకుల కృషి పట్టుదల ఆ భగవంతుడు కూడా మా యాగానికి వరం ఇచ్చి ఆ దేవుని దయ అని లోకా సమస్త సుఖినోభవంతు అని దీవించే అర్చకులది దీన పరిస్థితి అని దీవించే ఈ చేతులు శుక్రవారం రోజు ప్రభుత్వం వైపు యాచించే స్థాయికి వచ్చాయని ఇది ప్రభుత్వం పెద్ద మనస్సు ఆలోచించాలని అందరికీ కనీస వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, హిందూ మతం పెంపొందాలని మాపై బురద చల్లే దుష్టశక్తుల భరతం పట్టి మా ఐక్యత చాటుతామని అన్నారు. సంఘాన్ని విచ్చిన్న చేసే శక్తుల నుంచి మనం మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు కొండమాచారి, ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవి,ప్రధాన కార్యదర్శి పరాంకుశం, రమేష్ ,కోశాధికారి కందాలై వెంకటరమణాచార్యులు, రాష్ట్ర కార్యవర్గం నుంచి వెంగళం సంతోష్ శాస్త్రి పాల్గొన్నారు.

# ఫారెస్ట్‌లో పార్కులేషన్ ట్యాంకులు



**మేడిపల్లి, జులై 25 (జనంసాక్షి):** మేడిపల్లి మండలంలోని గోవిందారం నుండి ఒడియాడు అటవీ మార్గంలో వెళ్లే దారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూగ జీవాల, వన్యప్రాణుల దాహార్తి తీర్చుట కొరకై పార్కులేషన్ ట్యాంక్‌బి2 ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో 2022 బి23 సంవత్సరంలో కొడిమ్యాల రేంజ్ పరిధిలోని గోవిందారం సెక్షన్‌లో కంపబిఎన్ పి.విబిఎన్ ఎఫ్ ఎంబిఏ ఎన్ ఆర్ పథకం కింద గోవిందరం బీట్ నందు నిర్మించారు. తద్వారా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి వన్య ప్రాణుల దాహార్తిని అటవీ శాఖ అధికారులు తీరుస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



**మల్లాపూర్ జులై25 (జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు గురించి ఆకస్మిక తనిఖీ చేసి సమావేశం ఏర్పాటు చేసి రోగులకు అందించాల్సిన సేవల గురించి అలాగే ఈ వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధుల గురించి వివరించారు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ప్రోగ్రాం అధికారులు ,డాక్టర్ వాహిని వైద్యాధికారి, రవీందర్ జిల్లా ప్రోగ్రాం అధికారి,సత్యనారాయణ జిల్లా మలేరియా అధికారి,మురళి, శ్యాము, శ్రీనివాస్, జిల్లా పర్యవేక్షకులు, రామ్మోహన్ సిహెచ్‌ఓ, ఆరోగ్య పర్యవేక్షకులు, మరియు ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు హెల్త్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ ఇంటి ముట్టడి ఉద్రిక్తం

- పీడీఎస్యూ, ఏఐఎఫ్డీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు అరెస్ట్





**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్యూ, ఏఐఎఫ్డీఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ఇంటిని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పీడీఎస్యూ, ఏఐఎఫ్డీఎస్ విదార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి జిల్లా కేంద్రంలోని నాలుగో టౌన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలలు డేంజర్ జోన్ లో ఉన్నాయని అన్నారు. గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ బకాయిలు 8 వేల కోట్లు విడుదల చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని, నర్సరీ నుండి ఇంజనీరింగ్ వరకు ఫీజులను నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న డిఇఓ, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్, ఏఐఎఫ్డీఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, పీడీఎస్యూ జిల్లా నాయకులు మనోజ్, సాయినాథ్, రాహుల్, శ్రీకాంత్, పీడీఎస్యూ నగర నాయకులు సాయి కిరణ్, దుర్గాప్రసాద్, ఏఐఎఫ్డీఎస్ నాయకులు మోసిన్, సాయి, మధు పాల్గొన్నారు.

# గంగమ్మ వాగు పనులను పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి సమీపంలో గల గంగమ్మ వాగు పై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. రామారెడ్డి గ్రామం సమీపంలోని ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 3 కోట్లు వ్యయం జరిగిందని. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్‌కు బ్రిడ్జ్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ మోహన్, డీఈఈ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, జులై 25 (జనంసాక్షి):**తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంటటౌన్ జనరల్ బాడీ సమావేశం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలోశుక్రవారం రోజున గేరా రాజకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ జమ్మికుంటలో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకమైన స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అలాగే పెండింగ్ క్లైమ్ లు వెంటనే చెల్లించాలని, ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు కేటాయించాలని,ఇతర రాష్ట్రాల్లో ఏదైతే కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లుగా ఇక్కడ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట టౌన్ నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ నూతన కమిటీ అధ్యక్షులుగా మారేపల్లి చందర్,కార్యదర్శిగా పులికోటి సదానందం, ఉపాధ్యక్షులుగా కనకం భాగ్య,పూదారి సామి,సహాయ కార్యదర్శిగా మంచాల స్టీఫెన్ రాజ్,కోశాధికారులుగా ఎయిర్టెల్ లక్ష్మి,కుమ్మరి లక్ష్మి, ప్రచార కార్యదర్శులుగా రావుల రాజయ్య, బోయిని లక్ష్మి ,కమిటీ సభ్యులుగా మల్లేశ్వరి అంకాల లక్ష్మి, నరేష్,రాధా రాజయ్య పాల్గొన్నారు.

## తండ్రి పేరుపై సమాజానికి సేవలు ఆదర్శనీయం

- ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ



**ఆర్మూర్, జులై 25(జనంసాక్షి):** తండ్రి త్యాగాన్ని మరువకుండా తండ్రి పేరు పై ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేయడం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆర్మూర్ పట్టణ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మీనుగు లస్మన్న 12వ వర్ధంతిని పురస్కరించుకుని రాజా గంగారాం,రాజేశ్వర్ ల ఆధ్వర్యంలో చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ చేతుల మీదుగా 110 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ. 35 వేల విలువగల ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు.పోలీస్ రాజేశ్వర్ మాట్లాడుతూ మా కుటుంబంలో తండ్రి త్యాగాన్ని మరువలేమన్నారు.తండ్రి బాధ్యతే మమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చేతన కుమారి,ఉపాధ్యాయులు చంద్రకళ.గీతాంజలి.రవి. గంగాధర్.తాజా మాజీ సర్పంచ్ ఇందుర్ సాయన్న. సమాజ సేవకుడు గడ్డమీది లింగం గౌడ్. మాజీ సర్పంచులు గంగారెడ్డి, సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్.వీడీసీ అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్.మాజీ ఉపసర్పంచ్ డిష్ రాజు. డాక్టర్ శంకర్ దాస్.చిట్యాల పోశెట్టి.గ్రామ యువకులు, పాల్గొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు



**పిట్లం,జూలై25,(జనంసాక్షి):** మండల పరిధిలోని చిన్న కొడప్గల్, కోమటి చెరువు తాండ,బుర్నాపూర్ గ్రామాల్లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అందచేస్తుంది అని,పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీల పథకం అమలు చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారి ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం




**పిట్లం,జూలై25,(జనంసాక్షి):** మండల పరిధిలోని గల కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎస్.వి కిషన్ తెలిపారు.ఈ శిబిరంలో ఆప్థల మిక్ అసిస్టెంట్ హరికిషన్ రావ్ ఓపీ55 మందిని చూడగా ఐవో ఎల్0 9మందిని,బోధన్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది అని తెలిపారు.ఒక లుకోమా ను గుర్తించి హైదరాబాద్ సరోజినీదేవి కంటి ఆసుపత్రికి పంపారు.18మందికి కంటి సమస్యలు గుర్తించి కంటి అద్దాలు తీసుకోవాలని,ఐడ్రాప్స్ మందులు ఇచ్చామని తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కార్యదర్శి బాలు,కోశాధికారి మారుతిరెడ్డి, వైద్యులు అశోక్ పాల్గొన్నారు.

# ఏడీ, ట్రైనర్, సిబ్బందికి ఘన సన్మానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :** నిజామాబాద్ న్యాక్ సెంటర్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) లో జులై 8వ తేదీన ప్రారంభమైన ఎలక్ట్రిషన్ (2వ పెయిడ్ ) బ్యాచ్ శుక్రవారం నాటికి శిక్షణ తరగతులు పూర్తవగా, అసిస్టెంట్ డైరెక్టర్ లింబాద్రి, ట్రైనర్ దిలీప్, సిబ్బందిలను ట్రైనీలు (విద్యార్థులు) శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడి లింబాద్రి మాట్లాడుతూ న్యాక్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతి, యువకులు చేరి, తమకు ఇష్టమైన రంగాలలో స్కిల్స్ డెవలప్మెంట్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ట్రైనర్ దిలీప్ మాట్లాడుతూ న్యాక్ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి అభినందనలు తెలిపారు. శిక్షణ పొందినవారు తమ యొక్క సర్టిఫికెట్, ప్రతిభ ఆధారంగా విదేశాలలో, ప్రైవేటు కంపెనీలలో సులభంగా ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ కృష్ణ, ప్రదీప్, ఓంకార్, వార్డెన్, ట్రైనీలు ఐలాపురం సాయన్న, సుద్దాల రంజిత్, బోర బాజన్న, కొత్తపల్లి రాకేష్, కల్లెడ వినోద్ , ఎక్కల్ దేవ్ నరేష్, కన్నె గరి గంగారెడ్డి , గన్నారపు వంశీకృష్ణ , కూరగాయల ఆదిత్య, పోల రాజశేఖర్, కొడిగెల సంజయ్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు మబ్బు శ్రీనివాస్ తండ్రి మబ్బు మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట విలోచవరం యూత్ అధ్యక్షులు రాగం శ్రీనివాస్, ఐతా సదన్, అక్కపెల్లి యూత్ నాయుకులు పెయ్యాలా అభిరామ్, ఆర్ల విఖిల్, ఫహీమ్, కొంతెం సుమన్, శ్రీకాంత్, సూరపల్లె యూత్ అధ్యక్షులు చంద్రు విజయ్ పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్న పోరుమల్ల రహదారి

- గుంతల మయంగా మారడంతో భయపడుతున్న ద్విచక్రవాహనదారులు





**మేడిపల్లి, జూలై 25 (జనంసాక్షి):** పోరుమళ్ళ గ్రామంలోని కి వచ్చే రోడ్డు మార్గం గుంతల మయమై వర్షం నీరు నిలిచి ప్రమాదకరంగా మారింది. తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశాబ్ద కాలం పైగా అయినప్పటికీ రోడ్డు మరమ్మతులు లేక పలు ప్రమాదాలు సంభవించిన, గత సంవత్సరం ద్విచక్ర వాహనాలు గుంతలమైన రోడ్లపై ఢీ కొట్టుకొని ఓ వ్యక్తి పక్షం రోజులకు పైగా కోమాల్లోకి వెళ్లిన పరిస్థితి, కాళ్లు విరిగి ఆసుపత్రి పాలైన మరో వ్యక్తి, నూతన రోడ్డుకు మంజూరు చేసి నిర్మాణం చేపట్టకపోవడంతో పోరుమల్ల నుండి గుండ్లపల్లి, తొందరరావుపేట, మోరపల్లి మీదుగా వెళ్ళు మార్గం జగిత్యాల పట్టణానికి దగ్గరగా ఉండడంతో ఎక్కువ వాహనాలు ఈ రోడ్డు గుండా వెళ్ళవలసిన పరిస్థితి. గుంతలు గుంతలుగా ఏర్పడడంతో రోడ్లు బాగులేక పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్పంచుల కాలం ముగియడంతో ప్రస్తుతం రోడ్లకు ఇరువైపులా ప్రమాదకరంగా నిలిచిన వర్షపు నీటిని ఆదర్శయూత్ తరఫున పారిపల్లి చంద్రపాల్ తన ట్రాక్టర్ సహాయంతో గుంతలను, వర్షపు నీటిని ప్రస్తుతానికి తొలగించాడు. నాయకులు మారిన ప్రభుత్వాలు మారిన, రోడ్ల పరిస్థితి అలాగే ఉండడంతో యువజన సంఘాలు మాజీ ప్రతినిధులు, నాయకులకు విన్నవించినప్పటికీని రోడ్ల పరిస్థితి అలాగే ఉండడంతో ప్రతి వర్షాకాలంలో గుంతల మయమై ప్రమాదకరంగా మారుతున్నప్పటికీ, కొత్తగా రోడ్డు నిర్మాణనికి మంజూరు చేయకపోవడం, వాహనదారులు, గ్రామస్తులు ఇవేమిటి రోడ్లని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రాత్రివేళ ఈ రోడ్లపై వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. నాయకులు స్పందించి ఇప్పటికైనా తారు రోడ్డు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు, వాహనదారులు కోరుచున్నారు.

# ప్రత్తి పంటలో నీరు నిలవకుండా జాగ్రత్త వహించాలి

- రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



**మంథని, (జనంసాక్షి) :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన ప్రత్తి పంటలో నీరు నిలవకుండా జాగ్రత్త వహించాలి..”అందుకుగాను మురుగునీటి వసతి కల్పించాలని కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “ప్రస్తుతం నేలలో తేమ శాతం అధికంగా ఉండడం వల్ల మొక్కలు నేల నుండి పోషకాలను గ్రహించలేవు కావున మొక్కలు ఎర్రబడడం గమనిస్తాం “దీని నివారణకు గాను వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే నానో యూరియా ద్రావణమును పిచికారి చేయాలి. “నానో యూరియా పరిమాణము 50 నానో మైక్రాన్ గా ఉండడం వలన ఇవి పత్ర రంధ్రాల గుండా మొక్కకు త్వరగా చేరుకోవడం జరుగుతుంది కావున మొక్కలు త్వరగా కోలుకుంటాయి.”అదే విధంగా నీటిలో కరిగే ఎరువులు అయినటువంటి 19:19:19 మరియు సూక్ష్మ పోషకాలను పిచికారి చేయాలి. “వరి పంటలో తీసుకున్నట్లయితే 75-80 శాతం వరకు వరి నాట్లు వేయడం జరిగింది, అదేవిధంగా ప్రస్తుతం మిగిలిన విస్తీర్ణం కూడా నాట్లు వేస్తున్నారు ఇట్టి క్రమంలో నీటి ప్రవాహం ఉన్న పొలాలలో, లోతట్టు ప్రాంతాలలో వర్షం తగ్గిన తర్వాత నాట్లు వేసుకోగలరు ఎందుకు అనగా నాటు వేసిన తర్వాత నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వలన లోతట్టు ప్రాంతాలలో నారు మునిగిపోవడం వలన పంటకు నష్టం జరుగుతుంది. “అదే విధంగా ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో వరి పంటకు ఎరువులు వేయరాదు ఒకవేళ ఎరువులు వేసినట్లయితే అవి నీటిలో కరిగి నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోయి వృథా అవుతుంది. మన మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు , డీసీఎంఎస్, పిఏసిఎస్ కేంద్రాలలో 161.60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదు. అనగా 3,580 బస్తాల యూరియా అందుబాటులో కలదు. రైతు సోదరులను కోరేది ఏమనగా అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేసుకోవాలి, ఒకవేళ రవాణా సౌకర్యం లేదు అని ముందుగానే కొనుగోలు చేసి నిలువ చేసినట్లయితే వాటిలో ఉన్నటువంటి పోషక విలువలు తగ్గుతాయి కావున రైతులు ఇట్టి నష్టాన్ని గుర్తించి అవసరం మేరకే కొనుగోలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే



**చొప్పదండి,జూలై25 (జనంసాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చొప్పదండి పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడారు. హైకోర్టు మొట్టి కాయలు వేస్తే తప్ప రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు పెడుత లేడాని ఎద్దేవా చేశారు. మోసపూరిత దొంగ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక స్థానిక సంస్థలు ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా లేరని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యాలని హేళన చేశారు. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా ప్రజలు మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి గద్దెనిక్కారని ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గంలో అబివృద్ధి చేయలేదని విమర్శించారు. కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలంలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తే అవి ఎక్స్పైర్ అయ్యాయని కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని వండిపడ్డారు. కెసిఆర్ కిట్లు 2028 వరకు ఎక్స్పైర్ రేటు ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పని చేసే మళ్లీ గులాబీ జెండా ఎగుర వెయ్యాలని అన్నారు. అనంతరం జాతి స్థాయిలో ఉత్తమ సొసైటీ అవార్డు అందుకున్న సంఘ చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ,గడ్డం చుక్కారెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 28న కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి

నిజామాబాద్ జిల్లా బ్యూరో్ జూలై 25 (జనంసాక్షి) : ఈనెల 28న ఎంఆర్పీయస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నామని ఈ కార్యక్రమాన్ని మాదిగ, మాదిగ ఉపకులాలు జయప్రదం చేయాలని ఎంఆర్పీయస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమయ్య అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్పీయస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం ఈనెల 28వ తేదిన కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని మాదిగ, మాదిగ ఉపకులాలు కలిసి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇవ్వాలని, అసైన్మెంట్ భూములను సర్వహక్కులు కల్పించి, పట్టాలుగా మార్చి ఇవ్వాలన్నారు. పేద నిరుపేదలకు భూమిలేని వారికి ప్రభుత్వం గుర్తించి వారికి భూమి ఇవ్వాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ .4 వేల పింఛను ఇవ్వాలని, పింఛన్దారులకు 4 వేల నుండి 6 వేల వరకు పెంచి ఇవ్వాలని, గతంలో ఎస్సీ. ఎస్టి కార్పొరేషన్ ఇండస్ట్రియల్‌లో రుణాలు తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఎస్సీ ఎస్టీలకు ఇంటి



నిర్మాణానికి వారు నిర్ణయించిన రూ.5 లక్షలు కాకుండా రూ.10 లక్షలు పెంచి ఇవ్వాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితులను అభివృద్ధి చేయాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితులను అభివృద్ధి చేయాలని, ఎస్సీ డెవలప్మెంట్ శాఖ రూ.10.వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్పొరేట్ ప్రవేట్ విద్యా సంస్థలలో చదివే ఎస్సీ ఎస్టీలకు 25% రిజర్వేషన్ విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలన్నారు. మా డిమాండ్లను నెరవేర్చేంతవరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశీరాం మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ మాదిగ, సుభాష్ మాదిగ, సాయిలు మాదిగ, శ్రీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ నూతన ఆయుర్వేదిక్ డాక్టర్గా దీప



నాగిరెడ్డిపేట్,జూలై 25 (జనంసాక్షి): నాగిరెడ్డిపేట మండలం నూతన ఆయుర్వేదిక్ డాక్టర్గా జై.దీప నూతన బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట మండలంలో ఆయుర్వేదిక్ డాక్టర్గా లేక మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు.ఇట్టి విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులకు పలుసార్లు విన్నవించడంతో అట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నాగిరెడ్డిపేట మండలానికి నూతన ఆయుర్వేదిక్ డాక్టర్గా దీపను నియమించినట్లు ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం ఆమె పదవి బాధ్యతలు స్వీకరించారు.కావున మండలంలోని ప్రజలందరూ ఆయుష్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

## ఉచిత కంటి వైద్య శిబిరం



ముత్తారం జూలై 25(జనంసాక్షి) : ముత్తారం కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మడేకర్ ఐ ఆసుపత్రి రేకుర్తి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేష్ హాజరై ప్రారంభించారు. ఈ క్యాంపునకు 38 మందికి పైగా వృద్ధులు పాల్గొన్నారు. వారిలో కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 16 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి బస్సులో రేకుర్తి తరలించారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు బోడకుంట రాంకిషన్, ఎంపిఓ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ జి.నరేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి క్లబ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ మహేందర్ రావు, ఉపాధ్యక్షులు జక్కుల సాయిలు పటేల్, క్లబ్ సీనియర్ సభ్యులు దుబాసి కుమార్ పాల్గొన్నారు.

శ్రావణమాస మొదటి శుక్రవారం నేపథ్యంలో

# అశేష సంఖ్యలో శ్రీ మహాశక్తి దేవాలయానికి తరలివచ్చిన భక్తులు

- ఘనంగా జరిగిన సామూహిక కుంకుమ పూజలు



కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 25 (జనంసాక్షి) : కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భకులు పోటెత్తారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారిం ది. శ్రావణమాసం మొదటి శుక్రవారం నేపథ్యంలో దేవాలయానికి అశేష సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహి ళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించారు. సాయంత్రం వేళ సామూహి క కుంకుమార్చన పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారంకు ఎంతో విశిష్టత ఉండడంతో, శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి



చాలా ప్రీతికరమైన ఈ రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలోని అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళ భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. దేవాలయంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబం సుఖ సంతోషాలతో, ఐశ్వర్యంతో ఉంటా రని శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చే భక్తుల కుంకుమ పూజలు జరుగుతాయి అని తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్

## కమిటీ చైర్మన్‌గా కుడుదుల వెంకన్న



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కుడుదుల వెంకన్నను నియమిస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకన్న మాజీ అసెంబ్లీ స్పీకర్ శ్రీపాదరావు హయాం నుంచి కాంగ్రెస్ పార్టీలో సిన్సియర్‌గా పనిచేస్తూ మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు లకు విధేయుడిగా పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశారు. అలాగే వైస్ చైర్మన్ గా ముస్కుల ప్రశాంత్ రెడ్డి, సభ్యులుగా మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండి.అంకుష్, రేగళ్ల రామ్మోహన్‌రావు, పూదరి శంకర్, గద్దం పోచయ్య, అజ్మీర చందు నాయక్, పొన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నరసింహారావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్ లింగం, సింగిల్ విండో చైర్మన్ మల్హార్, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి, అగ్రికల్చర్ ఏడిఏ మంథని, మంథని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌లను సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వెంకన్న నియామకం పట్ల మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# మాదిగలు భారీగా తరలి రావాలి

రాజన్న సిరిసిల్ల బ్యూరో్ జూలై 25. (జనంసాక్షి): ఈనెల 30న మాదిగ శాసనసభ్యులకు జరిగే ఆత్మీయ సమ్మేళనం కోసం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి మాదిగలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్ కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కత్తెర దేవదాస్ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల సన్మాన కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని తిరిగి ఈనెల 30వ తారీఖున కే కన్వెన్షన్ హాల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు మంత్రివర్గంలో వర్గంలో సముచిత స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వద్లూరి లక్ష్మణ్ తో పాటు 8 మంది మాదిగ శాసనసభ్యులకు ఆత్మీయ సత్కారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి కే కన్వెన్షన్ వరకు ర్యాలీ నిర్వహించడం




జరుగుతుంది కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి మాదిగలు భారీగా తరలి రావాలని కోరారు. సమావేశంలో అంకని భాను, నేదురు లక్ష్మణ్ ,కొట్టెపల్లి సుధాకర్, నక్క నరసయ్య,బొడ్డు నారాయణ, గొల్లపల్లి పరశురాములు,వంతడుపుల రాము, తంగళ్ళపల్లి దేవయ్య,ఆకునూరి బాలకిషన్, గద్దం కిరణ్,ఆకునూరి ప్రవీణ్,గద్దం ప్రసాద్,గద్దం హనుమన్లు, కొంపెల్లి శ్రీనివాస్,బొడ్డు రమేష్,రాళ్లపల్లి కళ్యాణ్ ,బట్టు ప్రసాద్. ఆకునూరి దేవయ్య. పాల్గొన్నారు.

# సాధారణ బదిలీలకు అవకాశం ఇవ్వాలి

- టీఎస్ యుటిఎఫ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (జనంసాక్షి) : కేజీబీవీ, యుఆర్ఎస్ సహ సమగ్ర శిక్ష ఉద్యోగులకు స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు అనుమతితో పాటు ఉన్న ఖాళీల్లో సాధారణ బదిలీలకు కూడా అవకాశం ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్.జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, మరియు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు దంపతులు, పరస్పర కేటగిరీలో బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని, వారి వివరాలను ఈనెల 26 లోగా ఎస్పీడి కార్యాలయానికి పంపాలని ఆదేశిస్తూ సమగ్ర శిక్ష, రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మెమో నెం 3638 ద్వారా ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ ఉత్తర్వులను టిఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తున్నదని,అయితే ఇటీవల పలు కెజిబివిలు అప్ గ్రేడ్ అయ్యాయని,కొందరు సిబ్బంది ఇతర ఉద్యోగాలకు పోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయని, పలువురు ఉద్యోగులు అతి తక్కువ వేత నంతో దూరప్రాంతాల్లో పని చేస్తూ బదిలీలు కోరుకుంటున్నారని, గత మూడు సంవత్సరాల్లో బదిలీలు జరిగినా వారిలో చాలా మందికి అవకాశం రాలేదన్నారు. వారికి మేలు జరిగే విధంగా నూతనంగా మంజూరైన మరియు ఖాళీగా ఉన్న పోస్టుల్లో సాధారణ ఉద్యోగులకు కూడా బదిలీకి అవకాశం కల్పించాలని, దరఖాస్తు గడువును మరో రెండు రోజులు పొడిగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సాయిలు డిమాండ్ చేశారు.



## ఎస్సై ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



పెద్ద కొడప్గల్ జూలై 25 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని అంజని గేటు వద్ద జాతీయ ప్రధాన 161 రహదారిపై శుక్రవారం ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు పరిశీలించి, వాహనంలో తరలిస్తున్న సామాగ్రిని తనిఖీ చేశారు. వాహనదారులు పెండింగ్ చలాన్లను త్వరగా కట్టుకోవాలన్నారు. నిషేధిత పదార్థాలు రవాణా చేయవద్దని, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్‌తో పాటు స్టేషన్ సిబ్బంది, కామారెడ్డి స్పెషల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర
# గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ. 3 కోట్లు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :**జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి 3 కోట్ల రూపాయలను కేటాయించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతరెడ్డి రాజారెడ్డి అధ్యక్షత వహించగా, సభ్యులు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాశాధికారి, డిప్యూటీ డైరెక్టర్ వయోజన విద్య హాజరు అయ్యారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ 2025-26 సంవత్సరపు బడ్జెట్ ను ఆమోదించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణమునకు రూ.3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, జిల్లాలో ఏర్పడిన నూతన మండలాలలో శాఖా గ్రంథాలయలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నకు ప్రతిపదనలు పంపుటకు తీర్మాణించామన్నారు. ఆర్మూర్ శాఖా గ్రంథాలయంలో పాఠకులు అధికంగా వస్తున్నందున పాఠకుల సౌకర్యం కొరకు ఈ గ్రంథాలయ పనివేళలను రోజుకు 6 గంటల నుండి 12 గంటలకు పెంచుటకు తీర్మాణించారు. అన్ని గ్రంథాలయలలో పాఠకుల సౌకర్యం కోసం మౌళిక వసతులను మెరుగు పరుచుటకు తీర్మాణించారు.

# ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డులు పంపిణీ



**నాగిరెడ్డిపేట్, జులై 25(జనంసాక్షి):** అక్కంపల్లి, గోలిలింగాల, ఆత్మకూర్, మాసానిపల్లి, గ్రామాలతోపాటు వివిధ గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన రేషన్ కార్డులు ఇప్పట వరకు అలాగే ఉన్నాయని తెలిపారు.గత పది సంవత్సరాలు పాలించిన టిఆం ఎస్ ప్రభుత్వం ఏఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదని మండి పడ్డారు.మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాం లో పేద ప్రజల కోసం మళ్లీ తిరిగి కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు.స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం నాగిరెడ్డిపేట్ మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా
# అమ్ముతున్న ఎరువుల దుకాణం సీజ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 25 (జనంసాక్షి) :** వేములవాడలో ఫర్టిలైజర్ షాపుకు ఎలాంటి అను మతులు లేకుండా ఎరువులు అమ్ముతున్న దుకాణాన్ని శుక్రవారం వ్యవసాయ అధికారులు తనిఖీలు చేసి దుకాణాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ వేములవాడలో రెండో బైపాస్ రోడ్డులో వెస్టీజ్ మార్కె టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నడుస్తున్న దుకాణములో మాకు ఉన్న సమా చారం మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. తనిఖీలో భాగంగా ఎరువుల లైసెన్స్ లేకుండా అమ్ముతున్న వివిధ రకాలైన ఎరువుల స్టాక్ ను గుర్తించడం జరిగిందని,అట్టి స్టాక్ మొత్తం జప్తు చేయడంతో పాటు ఎరువుల నియంత్రణ చట్టం1985,నిత్య అవసరాల చట్టం 1955 పై కేసు నమోదు చేశామన్నారు.ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జాల్ బేగం,సహాయ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు



**ముస్తాబాద్ జులై 25 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్ 19 సుర ప్రదీప్ , గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వ్యక్తులు ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109గ్రాముల గంజాయి ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు. మాట్లాడుతూ అక్రమంగా గంజాయి సేవించిన, క్రయ విక్రయాలు జరిపిన,కఠిన చర్యలుతప్ప వనిఈసందర్భం గాహెచ్చరించారు. యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది కాశీం ఉన్నారు.

# మోహినికుంట గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ



**ముస్తాబాద్ జులై 25 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలోని మోహినికుంట గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వది అన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము . మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారు అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు .ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు అనిత మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్, మోహినీకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బండి లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు మోహినికుంట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో,నిందుతులను పట్టుకోవడంలో పోలీస్ జగిలాలు పాత్ర కీలకం



**ముస్తాబాద్ జులై 25 (జనంసాక్షి):** పోలీస్ జగిలాలు నేర పరిశోధన,భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణ,విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు.పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ.విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగినసమయంలోనిందితులనుపట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ,ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు డాగ్స్, బాంబులు మరియు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో మరియు ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ,వైద్య సంరక్షణ,మరియు తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐలు కృష్ణ, మొగిలి, నటేష్,ఆర్.ఐలు రమేష్,యాదగిరి,ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐలు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్,సురేష్, శ్రీనివాస్, కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఎంపిటిసి జెడ్పిటిసి స్థానిక సంస్థల హాలో ఎన్నికల సమావేశం



**సైదాపూర్, జూలై 25( జనంసాక్షి) :**సైదాపూర్ మండలంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండలాధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయడమే ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.దచనల శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ రైతులకు సరైన మద్దతు లేదు. నిరుద్యోగులకు భరోసా లేదు. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి ప్రజలను నానా ఇబ్బందులు . పెడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ "ఇలాంటి పరిస్థితుల్లో మార్పు కోసం బీజేపీనే ప్రత్యామ్నాయం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు పీఎం కిసాన్రైతులకు నేరుగా ఆర్థిక సహాయం ఉజ్వల యోజన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు జల్ జీవన్ మిషన్ ఇంటింటికి తాగునీటి సరఫరా గ్రామ్ సడక్ యోజన రహదారి అభివృద్ధి ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్, అమృత్ వంటి పథకాలను "ప్రజలతో నేరుగా మాట్లాడండి. బీజేపీ చేసిన పనులు వివరించండి. అభివృద్ధికి కేంద్రం చేస్తున్న కృషిని ప్రజలకు చెప్పి. స్థానిక ఎన్నికల్లో ఈ విషయం ఓటర్లకు అర్థమయ్యేలా చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మారెడ్డి వీరమల్ల రవీందర్ రెడ్డి జంపాల సంతోష్ కందుల శ్రీనివాస్ రెడ్డి రమణారెడ్డి మల్లేష్ ముండయ్య ప్రవీణ్ రావు గుర్రాల అశోక్ రెడ్డి పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే గద్దె దింపుతాం



ఏర్పాటు చేశామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజ లకు సమన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కెసిఆర్ 10 లక్షలు దళిత బంధిస్తే 12 లక్షలు ఇస్తానని,రైతు బంధు ఎకరాకు పది వేలు ఇస్తే,15 వేలు ఇస్తానని,వృద్ధాప్య పింఛన్లు 2 వేలు ఇస్తే 4 వేలు ఇస్తానని, ఇల్లు కట్టుకుంటే మిగతా వారికి ఐదు లక్షలు దళితులకు,గిరిజనులకు ఆరు లక్షలు ఇస్తానని మోసం చేసింది ఈ ప్రభుత్వం అన్నారు.రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రైతుబంధు అరకోరవేసి సంబరాలు చేసుకోమని ప్రజలకు చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.50 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సింది 12 వేల కోట్లు ఇచ్చామని చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకుల చేతిలో మోసపోని వారంటు లేరని గుర్తు చేశారు.కరోనా సమయంలో ప్రపంచం మొత్తం ఆగమైనప్పుడు ప్రభుత్వానికి రూపాయి ఆదాయం లేకున్నా రైతు బంధు,కల్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు,వృద్ధాప్య పెన్షన్లు,గురుకులాల్లో సన్న బియ్యం ఆగలేదని తెలిపారు.కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏ పథకాలు ఆగలేవని నడిపెటోడు దమ్మున్న మొగోడు అయితే సంపద, ఆదాయం పుడుతది పేదల కందుతదన్నారు.




ముఖ్యమంత్రిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అది రాము,రేమో అని ఎద్దువా చేశారు.కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలు, నోటిఫికేషన్లు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నేను ఇచ్చాను అని చెప్పుతున్నడన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని దళితుడు ఒక్కొక్క రూపాయి కూడా కట్టు కొని ఇల్లు కట్టుకుంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఇల్లు కూలగొట్టాడని మండిపడ్డాడు. స్థానిక ఎమ్మెల్యేను కలవాలంటే క్యూఆర్ కోడుతో కలవాలనడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే మీచేతుల్లోనే ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుల తలరాతలు రాసేది ప్రజలేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం దళిత నాయకుడు మాజీ ఎంపీపీ ముదాం సాయిలు ఇంట్లో భోజనం చేశారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,మాట్లాడారు ఎమ్మెల్సీ దేశ్ పతి శ్రీనివాస్ మాటలు,పాటలు బిఆర్ఎస్ నాయకుల్లో నూతన ఉత్తేజం తెచ్చాయి. అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో వర్షంలో కూడా జనం కేటీఆర్ మాటలను వినడానికి ఓపికతో ఉన్నారు.ఈ ఆత్మగౌరవ గర్జనలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దిన్, మాజీ ఎమ్మెల్యేలు సురేందర్, బాజిరెడ్డి గోవర్ధన్,గంప గోవర్ధన్,దేశ్ పాండే, జనార్దన్ గౌడ్, దఫెదర్ రాజు,లింగంపేట్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,ఎల్లారెడ్డి మండల పట్టణ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఆతిమాముల సతీష్ గుప్తా,సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు,పటేల్ సాయిలు,డిసిసి డైరెక్టర్ కాసాల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను మరింత మెరుగు పర్చాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 25 (జనంసాక్షి) :** సీజనల్ వ్యాదులు ప్రభలకుండ పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో సాని టేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అది కారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్షాల నేపథ్యంలో చేపట్టే పారిశుధ్య కార్య క్రమాలు, సీజనల్ వ్యాదులకు తీస్కోవాల్సిన చర్యలు , వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటడంతో పాటు తదితర అంశ ాలపై అధికారులతో చర్చించి, కమీషనర్ పలు సలహాలు సూచనలు చేశారు. సంబంధిత అంశాలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కురుస్తు న్న వర్షాల పట్ల అధికారులు చాలా అప్రమత్తంగా ఉండి సహాయక కార్య క్రమాలుచేపట్టేలా చూడా లని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న, ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన వాటికి స్పందించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేసి నీరు నిలిస్తే తొలగించాలని తెలిపారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. విలీన గ్రామాల డివిజన్లతో సహా షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తించి చర్యలు చేపట్టాలని కోరారు. పారిశుధ్య పనులను మరింత మెరుగు పర్చాలని ఆదేశించారు. స్వచ్ఛ్ ఆటోలను డీఆర్ సీసీలకు వెల్లేలా చర్యలు తీస్కోవాని జీపిఎస్ ట్రాకింగ్ రీడింగ్ రిపోర్టును ప్రతి రోజు అందించా లని అన్నారు. స్వచ్ఛ్ ఆటోల జీపిఎస్ ట్రాకింగ్ ను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంటోల్ కు లింక్ చేయాలని అన్నారు. డీఆర్ఎఫ్ సీసీ, డంపుయార్డులు, గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో త్వరగా సీసీ కెమెరాలు బిగించాలని కోరారు. డంపు యార్డుకు వెల్లే చెత్త వాహనాలను ఎవరు అడ్డుకున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. నగరంలో నూతనం గా నిర్మాణం చేసిన పద్మానగర్ సమీకృత మార్కెట్ కు విద్యుత్ కనెక్షన్ పనులను త్వరగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని, అంభేడ్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ షెటర్లను అద్దెకు ఇచ్చేందుకు అక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాధర్ మొహియుద్దీన్, సానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవ గర్జన సభకు తరలివెల్లిన బిఆర్ఎస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్,జులై 25 జనంసాక్షి:** లింగంపేట మండల కేంద్రంలో శు క్రవారం నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నాగిరెడ్డిపేట మండలం ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.సభ ముగించిన అనంతరం నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి నివాసంలో విందు ఏర్పాటు చేయడంతో కేటీఆర్ వివిధ మాజీ మంత్రు లు, ఎమ్మెల్యేలు విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున కేటీఆర్,మాజీ మంత్రి ప్రశాంత్రెడ్డిలను కాలువలతో ఘనంగా కేటీఆర్ను మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, నాయకులు దారబోయిన కృష్ణ,దీపక్ రెడ్డి,సంతోష్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్,మీదే బాబురావు,ఆత్మకూరు బాబురావు, విజయ్,శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి,మోతే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలతో అందుబాటులోకి..**

**మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం**



**వేములవాడ రూరల్, జూలై -25 (జనంసాక్షి):** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ.. ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చింది. మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఇబ్బందులు దూరం చేసింది.కలెక్టర్ బుధవారం వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కట్టెల పొయ్యి పై వంటలు సిద్ధం చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బంది పడుతుండడాన్ని గుర్తించారు. వెంటనే ఆ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందజేశారు. దీంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆహార పదార్థాలను గ్యాస్ స్టవ్ పైనే సిద్ధం చేశారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ తో తమ పాఠశాలలోని కట్టెల పొయ్యి దూరమై గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి రావడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**నిజామాబాద్ కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి**

దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 27న

## సిరిసిల్లకు మందకృష్ణ మాదిగ రాక



ముస్తాబాద్ జిల్లా 25( జనంసాక్షి): ఈనెల 27న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రాక , కేక్ కన్వెన్షన్ హాల్ బైపాస్ రోడ్ సిరిసిల్లలో వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు బోదకాలు బీడీ కార్మికులకు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి పెన్షన్ దారులకు 4000, వికలాంగులకు 6000 రక్తహీనతతో బాధపడుతున్న వాళ్లకు 15000, పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు సుంచు మల్లన్న అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగింది ఇట్టి హామీ నెరవేర్చకపోతే ఆగస్టు 13న లక్షలాదిమందితో హైదరాబాదులో సదస్సును నిర్వహిస్తామని అన్నారు, కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో వికలాంగులు వృద్ధులు అధ్యయ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ముఖ్య మల్లయ్య, కొల్లూరు మహేష్, మెరుగు మల్లేష్, ముక్క శేఖర్, మచ్చ కొండయ్య, బదుగు బిక్షపతి శీలం లక్ష్మయ్య, నల్ల బాలెళ్ళు, దండోరా నాయకులు పాల్గొన్నారు.

## ఏండ్ల తరబడి ఒకే చోట పని

- సమగ్ర శిక్ష ఉద్యోగులకు సాధారణ బదిలీలు చెయ్యండి
- సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (జనంసాక్షి) : తెలంగాణా రాష్ట్రంలో సమగ్రశిక్షలో పని చేస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇటీవల ప్రభుత్వం కల్పించిన ముచ్యువల్ మరియు పౌస్ బదిలీలో ఉద్యోగులకు పెద్దగా ఉపయోగం లేదని ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీ లో ప్రకారం సాధారణ బదిలీలు చెయ్యాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా స్థాయిలో, కేజీబీవీ,యూ.ఆర్.ఎస్, మండల స్థాయిలో పని చేసే ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, ఐఈఆర్పీ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మరియు పాఠశాల స్థాయి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ పదిహేను సంవత్సరాలనుండి నుండి ఒకే చోట పని చేస్తున్నారు. ఉద్యోగులకు పెళ్లిళ్లు అయి ప్రస్తుత అత్తగారి ఇంటి నుండి ప్రయాణం చెయ్యడం, కొందరు భార్య ఒక చోట భర్త ఒకచోట వుంటూ విధులు నిర్వహించనికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగంలో చేరిన నుండి అదే చోట పని చేస్తే కొత్తగా ఉద్యోగాలు వచ్చిన వారికి అనుకూలమైన చోట ఉద్యోగాలు వస్తున్నాయి.దీని ద్వారా ముందుగా ఉద్యోగంలో చేరిన వారికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపడితే రాష్ట్ర లో పని చేస్తున్నా దాదాపు పది వెయ్యిల ఉద్యోగులకు లాభం చేకూరుందన్నారు.

### కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజును నియమిస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉండి తన వంతుగా ఎన్నికలలో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యారు. అలాగే వైస్ చైర్మన్ గా మంథని ముత్తారం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్ ,గుగులోతు ప్రవీణ్ కుమార్ ,పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్ ,దాసరి గట్టయ్య, ముస్కుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య ,సిద్దం మురళి, బి. బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ (ఇనగంటి భాస్కరరావుతో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి ,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్‌గా నియమితులు కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కనీస వేతనాల సవరణ, 9వేల పెన్షన్ కోసం

# 31న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



ఎడపల్లి, జూలై 25 ( జనంసాక్షి ) : కార్మికుల కనీస వేతనాలను సవరణ చేయాలంటూ, ఈపీఎఫ్ కార్మికులకు ఇచ్చే పెన్షన్ ను 9 వేల రూపాయలు పెంచి ఇవ్వాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బీడీ కార్మికులందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతిని చెల్లించాలంటూ తదితర డిమాండ్ల సాధనకై ఈ నెల 31వ తేదీన టి యు సి ఐ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీయుసిఐ రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానాకలాన్ గ్రామంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర సరుకులు ధరలు నిత్యం పెరుగుతూ ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్రంలోని కార్మికుల వేతనాలు మాత్రం గతంలో 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల సవరణలను చేయకపోవడం మూలంగా ఆర్థికపరమైన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అందుకే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను సవరించి కనీసం 26 వేల వేతనాన్ని ఇవ్వాలని, బీడీ కార్మికులకు వేయి బీడీలకు 500 రూపాయలు చెల్లించాలని, ఈపీఎఫ్ కార్మికులకు 50 సంవత్సరాల వయసు తరువాత ఇచ్చే పెన్షన్ ను 9వేల రూపాయల కాడికి ఇవ్వాలని కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, దేశ విదేశీ బడా కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని జిపి,బిఓసి మరియు ఇతర రంగాల కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని 31వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బి మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. సావిత్రి, సవిత, లక్ష్మి, గంగామణి, సునంద, సౌమ్య, అనురాధ, లావణ్య, పార్వతి, పద్మ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 25 (జనంసాక్షి) : శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రావణ మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు. తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు. శ్రావణమాసం ప్రతి ఇంటికి పండుగ వాతావరణం తెస్తుందని ఈ మాసాన్ని ఉపవాసాలతో పలు పూజ కార్యక్రమాలతో కొనసాగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేయడమే కాకుండా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుతున్న సమాజానికి అనుగుణంగా పని చేయాలి

- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర





నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (జనంసాక్షి) : మారుతున్న సమాజానికి అనుగుణంగా పోలీసులు పని చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరు, గైర్హాజరు సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. హిస్టరీ షీటర్స్, పాత నేరస్తులపై నిరంతర నిఘా, నైట్ బీట్, పెట్రోలింగ్ కార్యకలాపాలలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచాలని, నేరాల నివారణకు చేధనకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ అధికారి యం రాజేష్ చంద్ర నిర్వహించారు. ఈ సమీక్షలో బాన్సువాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి విట్టల్ రెడ్డి బాన్సువాడ టౌన్, రూరల్, బిచ్కుంద ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఆస్తి నేరాలను నియంత్రణ చేయడంలో సవాళ్లను పరిశీలిస్తూ నేరాల నివారణ కోసం జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బాన్సువాడ ట్యాంక్‌బండ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంజీర డ్యాం గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద గుజ్జల్ తండా సర్వాపూర్ వాగు లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పరిశీలించారు. వాగులు, వంతెనలు దాటి ప్రయాణించరాదని, సెల్ఫీలు తీసుకోవడం చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచంచారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీ బి. విట్టల్ రెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్ సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుంది

- రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ - మార్పులు చేర్పులకు అవకాశం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో జనం సాక్షి : (జులై 25)** శుక్రవారం రోజున చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల, మల్యాల మండలాలకు సంబంధించి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 3,632 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు %-% చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని, ఇది కాకుండా ప్రజాపాలనలోనూ దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. మీ వివరాలను పరిశీలించి.. అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారు. రేషన్ కార్డులు పొందిన వెంటనే వీరు సంబంధించిన మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. దాంతో వెంటనే ఆ సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డులు పొందిన కొత్త వారికి కూడా వర్తించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా, ఎరువులు

**ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





ఎడపల్లి, జూలై 25 ( జనంసాక్షి ) : జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లాలో ఇంకనూ 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పోల మల్లారెడ్డి, సహకార సంఘం కార్యదర్శి రాజారాం తో పాటు సిబ్బంది, స్థానిక నాయకులు ఉన్నారు.

# మా ఆడబిడ్డను వాడుకొని వదిలేస్తే ఊరుకుంటామా ఖబర్దార్

**బాన్సువాడలో దళిత సంఘాల హెచ్చరిక**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 25 (జనం సాక్షి) :**మా ఆడబిడ్డ నల్లజెరు జ్యోతిని పదహారు ఏండ్లు వాడుకొని వదిలేస్తామంటే ఊరుకుంటామా ఖబర్దార్ అని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో దళిత సంఘాల నాయకులు శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు మల్లూరు సాయిలు మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన నల్లజెరు జ్యోతి అనే మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నర్ర సాయిలు అనే బిసి కులానికి చెందిన ఒక నాయకుడు పదహారు సంవత్సరాల క్రితం ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని, ఒక బాబుకు జన్మనిచ్చి, వాడుకొని వదిలేసి, ఇప్పుడు వాళ్ళను రోడ్డుపై పడేయడం బాధాకరమన్నారు. తనకు తన కుమారునికి న్యాయం చేయాలని వెళితే, మాల కులం దానా అంటూ కులం పేరుతో దూషించడమే కాకుండా నేను చిల్లి గవ్వ కూడా ఇవ్వను నీతో ఏం అయితే అది చేసుకో అని నెట్టివేయడం సరైన విధానం కాదన్నారు. జ్యోతికి న్యాయం జరిగేవరకు ఊరుకునే ప్రసక్తే లేదని దళిత సంఘాల నాయకులు ముక్తకంఠంతో హెచ్చరించారు. డిమాండ్ చేశారు. నల్లజెరు జ్యోతికి న్యాయం జరిగే వరకు తమ దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు కూడా చేయడానికి వెనుకాడబోమని పేర్కొన్నారు. వెంటనే నర్ర సాయిలు తక్షణమే అమ్మాయికి చేసిన అన్యాయాన్ని ఒప్పుకొని, జ్యోతికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఎంత వరకైనా మా పోరాటాలు ఆపబోమని నర్ర సాయిలును హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిష్టాపురం సురేష్, అంబేద్కర్ సంఘం బాన్సువాడ పట్టణ అధ్యక్షులు నక్క విజయ్, మాల సంఘం అధ్యక్షులు గున్న సాయిలు, మరియు బాధితురాలు నల్లజెరు జ్యోతి, ఆమె కుటుంబ సభ్యులు శివ కుమార్, బాలయ్య, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి మద్రాస్ వారిచే విద్యార్థులకు అవగాహన సదస్సు



**మల్లాపూర్ జులై25 (జనం సాక్షి)** మండలంలోని సాతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈరోజు ఐఐటి మద్రాస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు ఇందులో భాగంగా 10 కోర్సులు దిగువన ఇవ్వబడ్డాయి.

01. డేటా సైన్స్ %డ% ఆల్ ఐఐటీ మద్రాస్.
02. ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ ఐఐటీ మద్రాస్
03. ఆర్కిటెక్చర్ %డ% డిజైన్ స్పా విజయవాడ
04. ఇంజనీరింగ్ బయోలాజికల్ సిస్టమ్స్,ఐఐటీ మద్రాస్
05. గణితం మరియు కంప్యూటింగ్‌తో వినోదం ఐఐటీ గాంధీనగర్
06. చట్టం, నల్సర్, హైదరాబాద్
07. గణితం అన్‌ప్లగ్డ్: ఆటలు %డ% పజిల్స్ ఐఐటీ మద్రాస్
08. ఏరోస్పేస్ యొక్క ప్రాథమిక అంశాలు ఐఐటీ మద్రాస్
09. జీవావరణ శాస్త్రం, ఐసర్ తిరుపతి
10. హ్యూమానిటీస్ అన్‌ప్లగ్డ్ ఐఐటీ కోర్సులను ఎనిమిది వారాలపాటు ఆన్లైన్లో శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుగలరు. ఈ కోర్సులు ఆగస్టు 4 నుండి ప్రారంభం కానున్నాయిఅని ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అన్నారు. ఇలాంటి కోర్సులను విద్యార్థులు విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత ఐఐటి అధ్యాపకులచే శిక్షణను అందిస్తుందని అలాగే సాతారం పాఠశాలను ఎంపిక చేసినందుకు ఐఐటి మద్రాసు వారికి, గ్రామ నాయకులు వీడీసీ సభ్యులు మాజీ తాజా ఎంపిటిసి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు తుప్పాటి లావణ్య. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలోపరిశీలించారు.పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్దిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్దిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్దిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్పి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా ఎంపీడీవోను పంచాయతీ సెక్రెటరీ నీ ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీరితోపాటు హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి ,డి ఇఇ సుభాష్, మరియు ఏఈ సుచిత్ర, లను ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించి తొందరగా పూర్తి చేయగలరని కలెక్టర్ ఆదేశించారు.

# ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ

**సదాశివనగర్ జూలై 25 (జనంసాక్షి)** సదాశివ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకామారెడ్డి (మర్కల్) నందు ఎస్. సి కేటగిరీ లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులకు డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి.కావున ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు నేరుగా కళాశాల కు వచ్చి అడ్మిషన్ పొందవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి తెలిపారు. ఈ ప్రత్యేక వివత దోస్త్ రిజిస్ట్రేషన్ జూలై 25 నుండి 31 తేదీ వరకు కొనసాగనుంది. సీటు కొరకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాల లో వెంటనే సంప్రదించగలరు.

# రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 25 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి రామారెడ్డి ఆసుపత్రిలో ఉన్నటువంటి సేవల గురించి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ కలెక్టర్ వెంట ఉన్నారు. మరియు జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు. రెండు రోజుల క్రితం దేమే కలాన్ లో ప్రబలిన అతిసార వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది ముందుగా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ సరిగ్గా అందుబాటులో ఉండడం లేదని కొందరు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినందున షోకాజ్ నోటీస్ జారీ చేయమని కలెక్టర్ ఆదేశించారు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఇతర రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం కావద్దు



**ఆధార బాధరగ ఎన్నికలు జరపకండి కోర్టు గడువు తీసుకొని, శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించండి**

**బీసీ సాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 25 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం కావద్దని,రాష్ట్ర ప్రభుత్వం ఆధార బాధరగ ఎన్నికలుజరపకుండ, కోర్టు గడువు తీసుకొని, శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల అమలుకు ఆటంకాలు వద్దని, బీసీలు వారి హక్కులను పోరాడి సాధించుకుంటారన్నారు. రానున్న రోజుల్లో బీసీలు రాజ్యాధికారం చేపట్టడం తథ్యమన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకెళ్ళి బిల్లుల ఆమోధంకై,కేంద్రంపై ప్రభుత్వం ఒత్తిడి ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ముస్లిమ్స్ పేరుతో బీసీలకు అన్యాయం చేసి దూరం కావద్దని, రిజర్వేషన్ల అంశాన్ని చిక్కుల్లో పడేయొవద్దన్నారు. శు క్రవారం తో కోర్టు గడువు పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల బిల్లుల ప్రస్తావన లేదన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలుకు బిల్ - 3 ,బిల్ - 4 లను రూపొందించి 2025 మార్చి 17 న ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం ఆమోధంకై పంపిన బిల్లులు ఆమోదం పొందకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు పంచాయతీ రాజ్ చట్టం - 2018 నీ సవరించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ ఆమోధంకై పంపిన అర్డినెన్స్ ఆమోదం గురించి గవర్నర్ న్యాయ సలహా కొరకు కేంద్ర హెూం శాఖకు పంపించడం జరిగిందన్నారు. హైకోర్టు నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని విధించిన గడువు శుక్రవారంతో ముగిసిందన్నారు. శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశం వాయిదా పడిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కు చెందిన పలువురు బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్ల అమలు అసాధ్యమని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం సాధ్యం కాదని ఆనడం వంటి అంశాలతో బీసీ వర్గాలు నిరాశ,నిస్పృహలకు లోనవుతున్నారన్నారు.



# కురుమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

**వేములవాడ (జనంసాక్షి):** రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల చైర్మన్ ఆదేశాల మేరకు, జిల్లా అడాక్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండల కురుమ సంఘం అధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి అధ్యక్షత వహించగా, మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అచ్చన్నపేట గ్రామానికి చెందిన దానే తిరుపతి, ఉపాధ్యక్షుడిగా ఎగుర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా గుంటి వంశీకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఇరుమళ్ళ మల్లేశం, చిన్న కోశాధికారిగా కట్లె బాలకిషన్, సలహాదారిగా కోరే తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. కార్యనిర్వాహక సభ్యులుగా ఒళ్ళెం నాగరాజు, జక్కుల తిరుపతి, ఎగుర్ల రాజు, గుంటి కనకయ్య, బైరి హనుమయ్య, ముత్తా రజిత, ఇరుమళ్ళ పవిత్ర ఎంపికయ్యారు. నూతన కమిటీని జిల్లా అడాక్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కురుమ కుల అభివృద్ధి కోసం నూతన కమిటీ కృషి చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ స్థాయిలలో కురుమ సంఘ సభ్యులు విజయం సాధించేలా పటిష్ఠంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం నాయకులు, మండల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మట్టి అందించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, జూలై 25,(జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల తురాక్కాశి కాలనీలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి సక్రమంగా అందించాలని మండల అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్దిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి దొరుకడం లేదని ఇసుక కూడా సమస్యగా మారిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. లబ్దిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపిడివో నిత్యం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి

## దరఖాస్తుల ఆహ్వానం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :** అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం నకు దరఖాస్తు చేసుకొనుటకై ఈ నెల 19వ తేది నుండి ఆగస్టు 31వ తేది వరకు అవకాశం ఉన్నదని, విదేశాలలో ఉన్నత విద్యానభ్యసించాలనుకునే పేద ఎస్.సి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం "అంబేద్కర్ కువర్సీస్ విద్యానిధి పథకం "క్రింద ఆర్థిక సహాయం అందిస్తున్నదని, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా కెనడా, సింగపూర్ దేశాలలోని విశ్వ విద్యాలయాల్లో చదవాలనుకునే వారికి ఈ పథకం క్రింద స్కాలర్షిప్ మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. విద్యార్థులు జిఆర్ఈ /జిఎంఏటీ లేదా టీఓఎఫ్ఈఎల్ /ఐఈఎల్టీటీఎస్ లలో అర్హత స్కోర్ తో పాటు, డిగ్రీలో 60 శాతం మార్కులు పొందియుండాలని, విద్యార్థి కుటుంబం యొక్క సంవత్సర ఆదాయం అన్ని విధాల 5 లక్షల రూపాయలు మించరాదని, ఆదాయము సర్టిఫికేట్ మీ సేవ నుండి పొందాలని, ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థికి మాత్రమే స్కాలర్షిప్ ఇవ్వబడుతుందన్నారు. విద్యానభ్యసించడానికి పాస్ పోర్ట్ మరియు వీసా కలిగి ఉండాలని, అక్రిడేషన్ పొందిన విదేశీ యూనివర్సిటీ, సంస్థ నుండి అడ్మిషన్ లెటర్ పొంది ఉండాలన్నారు. ఈ పథఖానికి ఆన్ లైన్ http://telanganaepass.gov.in ఈనెల 19వ తేది నుండి ఆగస్టు 31వ తేది సాయంత్రం 5.00.గం.ల వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కావున ఆసక్తి మరియు అర్హత గల ఎస్.సి విద్యార్థులు దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఈ నెల 28న నిధి ఆప్కే నీకత్ కార్యక్రమం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనంసాక్షి) :** నిధి ఆప్కే నికత్ 2.0 (మీ ఇంటివద్దకు ఈపీఎఫ్ఓ) కార్యక్రమం తేదీ 28వ తేది రోజున కె. రాఘవేందర్, ఎన్ ఫోర్స్మెంట్ ఆఫీసర్ అద్వర్యంలో సుఖ్ జిత్ స్టార్చ్ మిల్స్, ముబారక్ నగర్, నిజామాబాద్ జిల్లాలో మరియు నిమ్మన శ్రవణ్ కుమార్ ఎన్ ఫోర్స్మెంట్ ఆఫీసర్ ల అద్వర్యంలో వరుణ్'మోటార్స్, పాత రాజంపేట, కామారెడ్డి జిల్లాలో కార్యక్రమం నిర్వహించబడుతుందని నిజామాబాద్ అసిస్టెంట్ పీఎఫ్ కమీషనర్ పాటిల్ సిద్ధాంత్ సుహాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున, పీఎఫ్ చందాదారులు, యజమానులు, పెన్షనర్లు అందరూ తగిన ఆధారాలతో నిధి ఆప్కే నికత్ 2.0 కి హాజరు కావాలని ఒక ప్రకటనలో తేలిపారు. ఫిర్యాదులు అక్కడికక్కడే పరిష్కరించబడతాయి. కాబట్టి, ఈ సదుపాయాన్ని క్యాంప్ లో పాల్గొని ఉపయోగించుకోవాలని అభ్యర్థించారు.

## పెన్షన్ దార్ల హక్కుల సాధనకై

# సన్నాహ సభ విజయవంతం చేయండి

**రుద్రంగి జూలై 25 (జనంసాక్షి)** చలో రాజన్న సిరిసిల్ల జిల్లా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల మరియు పెన్షన్ దార్ల హక్కుల సాధనకై సన్నాహ సభ విజయవంతం చేయుటకు సిరిసిల్ల జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా అనగా వికలాంగుల కు 6 వేలు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు 4 వేలు ఇచ్చేంతవరకు జరిగే పోరాటంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇది వికలాంగుల జీవన మరణ సమస్య కావున పెన్షన్ దారులు అదరూ మరియు అర్హులైన పెన్షన్ రానివారందరూ ఈనెల 27న అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. విహెచ్ పిఎస్ మండల నాయకులు రాచకొండ స్వామి, గుగులోత్ తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ దొబ్బల ఆనంద్, చందుర్తి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తర్రే శంకరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# "రజని ఫెర్టిలిటీ సెంటర్లో ఘనంగా ప్రపంచ ఐవిఎఫ్, ఎంబ్రియోలజీ " వేడుకలు

◆ "ఎంబ్రియోలజీ క్రాష్ కోర్సులు ప్రవేశపెట్టిన రజని ఎడ్యుకేషనల్ సొసైటీ" ◆ రెనే వైద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, ఫర్టిలిటీ ◆ ఎక్స్ పార్ట్ , రజని ఫెర్టిలిటీ సెంటర్ అధినేత్రి డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 25(జనంసాక్షి)**
ప్రపంచ ఐవిఎఫ్ , ఎంబ్రియోలజీ డే వేడుకలు కరీంనగర్ ఇందిరానగర్ లోని రెనే హాస్పిటల్ ఆడిటోరియంలో రెనే వైద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, ఫర్టిలిటీ ఎక్స్పర్ట్ , రజిని ఫెర్టిలిటీ సెంటర్ అధినేత్రి డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ , ప్రొఫెసర్ యూ ఉమేష్ కుమార్ పాల్గొనగా, గౌరవ అతిథిగా డాక్టర్ ఎం. సరసిజా, డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ శాతవాహన యూనివర్సిటీ పాల్గొన్నారు.ప్రపంచ ఐవిఎఫ్ , ఎంబ్రియోలజీ డే సందర్భంగా ప్రజలకు శు భాకాంక్షలు తెలుపుతూ రెనే వైద్య సంస్థల డైరెక్టర్ , ఫర్టిలిటీ ఎక్స్పర్ట్ , డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని ఈ సందర్భంగా మాట్లాడుతూ... అసిస్టెంట్ రిప్రొడక్టివ్ ట్రీట్మెంట్ లోని (ఐవి) ఐవిఎఫ్ విధానం ద్వారా ప్రపంచంలో మొట్టమొదటి సారి 1978 జూలై 25 లో ఇంగ్లాండ్లో లూయిస్ జాయ్ బ్రౌనీ అనే అమ్మాయి జన్మించడం జరిగిందని, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం జూలై 25 రోజున వరల్డ్ ఐవిఎఫ్ , ఎంబ్రియోలజీ డేను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అసిస్టెంట్ రిప్రొడక్టివ్ ట్రీట్మెంట్ లోని వివిధ రకాల అత్యాధునిక వైద్య విధానాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది పిల్లలు లేని దంపతులకు పిల్లలు పుట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తాను తెలిపారు. వరల్డ్




ఐవిఎఫ్ , ఎంబ్రియాలజీ డే పురస్కరించుకొని రజిని ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నూతనంగా రెండు ఎంబ్రియాలజీ క్రష్ కోర్సులు ఎంబ్రియోలజీ విభాగంలో ప్రవేశపెడుతున్నట్టు ఈ సందర్భంగా తెలియజేస్తూ.. వివిధ రకాల జీవశాస్త్రంలో పట్టాభద్రులైన యువత ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకొని (ఐవిఎఫ్) ఐవిఎఫ్ వైద్యరంగంలో వాళ్ళ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఇదే కాకుండా ఐవిఎఫ్ వైద్య విభాగంలో ఎంబ్రియాలజిస్ట పాత్ర ఎంతో గొప్పదని తాను కొనియాడినారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ , ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, ఐవిఎఫ్ వైద్యరంగంలో డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని అందిస్తున్న వైద్య సేవలను కొనియాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఏ రంగంలో కృత్రిమ మేధా ద్వారా ఎంత ఆధునికత సంతరించుకున్న ప్రత్యక్ష గురువుకు మించిన, గురువు లేరని, ప్రతి దానికి గూగుల్ సర్చ్ పరిష్కారం కాదని మరీ ముఖ్యంగా వైద్యరంగంలో ఇలాంటి గూగుల్ సెర్చ్ సొంత వైద్య విధానం ద్వారా ఎన్నో దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లైన్స్ క్లబ్ నుండి అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్, ట్రెజరర్ సురేందర్, సభ్యులు మహేందర్, కార్డియోతోరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్, కార్డియాలజిస్ట్ దినకర్, రజని ఫెర్టిలిటీ సెంటర్ చీఫ్ ఎంబ్రాలజిస్ట్ డా.రాజేందర్ యాదవ్, జనరల్ మేనేజర్ బంగారు పవన్ ప్రసాద్, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తారంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**ముత్తారం జూలై 25(జనంసాక్షి)**
ముత్తారం మండల కేంద్రంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నేడు ముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో 01.04.2024 నుంచి 01.03.2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల 15 నుంచి 25 వరకు తనిఖీలు నిర్వహించాయని తెలిపారు. గ్రామాలలో గ్రామ సభలు పూర్తి చేసిన తరువాత తుది నివేదికను సమర్పించేందుకు మండల స్థాయిలో ఈ ప్రజా వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పశువులకు సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలి

### పశువైద్యాధికారి డాక్టర్. రామ్ ప్రసాద్

**సదాశివనగర్ జూలై 25 (జనంసాక్షి):**
పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సదాశివనగర్ మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ,ఆర్ . రామ్ ప్రసాద్ పాడి రైతులకు సూచించారు. సదాశివనగర్ గ్రామ వద్ద సీజనల్ వ్యాధులపై పశువిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ ప్రసాద్ పాడి రైతులకు పశు సంరక్షణ గురించి పలు సలహాలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులైన గాలికుంటు, గొంతువాపు, జబ్బ వాపు గురించి చెప్పారు. కాళీ గెట్టెల వ్యాధి, బ్లూటింగ్ (నీలి నాలుక వ్యాధి) పి పి ఆర్ (దొబ్బ రోగం/ పారుడు రోగం) తోపాటు అమ్మ తల్లి వ్యాధులను వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే గొర్రెలు మేకల పెంపకం దారులతో అవగాహన సదస్సు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు .టీకాలు వేయించుట పశుగ్రాసం సాగు దాన తయారీ వంటి వాటిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. సదస్సులో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొని పాడి రైతులతో మాట్లాడారు. అధిక పాల ఉత్పత్తి గురించి చెప్పారు. గొర్రెలు మేకల మాంసం అభివృద్ధికి వాడాల్సిన టానికులు మరియు నట్టల నివారణ కొరకు తీసుకోవాల్సిన మందుల గురించి తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు గంగొల్ల నవీన్ ,కార్యదర్శి జోగిని స్వామి, పశు వైద్య సిబ్బంది డి జుగల్ కిషోర్ ,ఇస్మాయిల్, సాయికుమార్ ,కాశిరెడ్డి పాడి రైతులు సుతారి రాజు ,రాకేష్ ,నవీన్, నర్సింలు, శ్రీనివాస్ గొర్రెలు మేకల పెంపకం దారులు మునిగాల సాయన్న ,బొంబాయి మల్లయ్య ,జోగిని రాజు, గంగమల్లు, నవీన్, అగ్గు మల్లయ్య, రెడ్డి మల్లేష్, జోగిని శివరాజు తదితరులు పాల్గొన్నారు.



## జెసిబి తో పత్తి పంట నష్టం చేయడం

# హేయమైన చర్య.

**గిరిజనుల భూములను జెసిబితో చేతికి వచ్చిన కందకలు**

**పంట నష్టం : గిరిజన జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్**

**గాంధారి, జులై 25 (జనంసాక్షి)**
20 30 ఏళ్ల సాగు చేసుకున్నటువంటి భూముల్లో జెసిబి తో పత్తి పంట నష్టం చేయడం ఇది హేయమైన చర్య.. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్...పెద్దకూడాప్గల్ మండల్. కాటేపల్లి తండా సోంపేట శివారులో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా గత 20 30 ఏళ్లు సాగు చేస్తున్న భూములలో జెసిపితో కందకలు తవ్వి పంట నష్టం చేయడం అటవీక చర్య కాకపోతే ఇంకేమీ ఉంటుందని అన్నారు. చేతికొచ్చిన పంట నష్టం చేసినటువంటి అటవీ అధికారులపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి 2005 చట్టం ప్రకారం సాగు చేస్తున్నటువంటి భూమిని సర్వే చేసి హక్కు పత్రం ఇవ్వాలని అన్నారు. నష్టం చేసినటువంటి అధికారులు సస్పెండ్ చేసి నష్టపోయిన గిరిజనులకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం కట్టాలని లేనిచో కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గణేష్, పాల్గొన్నారు.

# ఫాం హౌస్ కేసీఆర్.. అబద్దాల కేటీఆర్

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 25 (జనం సాక్షి) :**
బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని, ఒకరు ఫాం హౌస్ కేసీఆర్ అయితే మరొకరు అబద్దాల కేటీఆర్ అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తోందని అన్నారు. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, రూరల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 16,116 మంజూరు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కెసిఆర్ మనుమడు ఏ బియ్యం తింటున్నాడో పేదలకు కూడా సన్న బియ్యం ఇస్తామని కెసిఆర్ చెప్పిన మాటలు అన్ని అబద్ధాలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత



నిరుపేదలకు, విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తోందని, ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వాలని, ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎక్కడ కూడా ఇవ్వలేదని విమర్శించారు. కేటీఆర్ మతి లేకుండా మాట్లాడుతున్నారని, కెసిఆర్ ఫాంహౌస్ కు మాత్రమే పరిమితమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్క హామీ నెరవేరుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు భరోసా రైతు, రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తుందని అన్నారు.ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పీసీసీ జనరల్ సెక్రటరీ నాగేష్ రెడ్డి, పి సిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐసిడిఎంఎస్ చైర్మన్ తారాచంద్, ఎన్డిసిసిబీ వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్ సన్, వాసు బాబు కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, రెవిన్యూ అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వెస్టేజ్ దుకాణంపై అధికారులు ఆకస్మిక తనిఖీ కేసు నమోదు

**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని వెస్టేజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణ సముదాయంపై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో ఎరువుల లైసెన్స్ లేకుండా వివిధ రకాల ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించి, అక్కడి స్టాక్‌ను పూర్తిగా జప్తు చేశారు. అలాగే ఎటువంటి అధికార అనుమతులు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న ఈ సంస్థపై ఎఫ్‌సిఒ - 1985 , నిత్యావసర వస్తువుల చట్టం - 1955 ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల ద్వారా ఎరువుల సరఫరాలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ తనిఖీ లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహాయ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పాల్గొన్నారు.

## అధికారుల క్వార్టర్ల కౌన్సిలింగ్



**యైటింక్లయిన్ కాలనీ జూలై 25 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా అధికారులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌నందు ఇంత వరకు క్వార్టర్ లేని, చేంజ్ అఫ్ క్వార్టర్స్ కోసం ధరఖాస్తు చేసుకున్న ఆర్జీ 2, 3, ఏఎల్పీ, ఓసిపి-1 అధికారులకు అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్ డిజిఎం (పర్సనెల్) అరవింద్ రావులు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 26 క్వార్టర్లకు గాను 20 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కి 20మంది హాజరైనట్లు తెలిపారు. ఇందులో 5 మంది అధికారులు క్వార్టర్లను తీసుకున్నారని తెలిపారు.

# కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆకట్టుకున్న టెడ్ ఎడ్ టాక్స్




**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 25 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం రోజు టెడ్ ఎడ్ టాక్స్ నిర్వహించడం జరిగింది. గత సంవత్సర%శీ% కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాద్ రావు ల మధ్యన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో భాగంగా ఎంఓయూ లో సంతకం చేయడం జరిగింది. ఈ ఎం ఓ యు ప్రకారంగా పారమిత విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ అంతర్జాతీయ వేదికపై మాట్లాడడానికి సంబంధించిన శిక్షణను ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది. ఈ ఎంఓయు ప్రకారంగా ఇప్పటి వరకు ఆరుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టెడ్ జాతీయ వేదికపై మాట్లాడడం జరిగింది. వారి యొక్క టెడ్ టాక్స్ అమెరికా యొక్క టెడ్ ప్రధాన కార్యాలయం చే ఆమోదించబడి ప్రపంచవ్యాప్తంగా ప్రచురింపబడ్డాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అంతర్జాతీయ వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన, విలక్షణమైన టాక్స్ తో ఆకట్టుకోవడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచింది. ఈ ఎంఓయూ లో భాగంగా శుక్రవారం రోజు పారమిత విద్యార్థులు , ప్రభుత్వ విద్యార్థులు కలెక్టరేట్ ఆడిటోరియంలో పలు ఆసక్తికరమైన అంశాలపై అద్భుతంగా టాక్స్ ఇవ్వడం జరిగింది. శుక్రవారం రోజు జరిగిన ఈ అంతర్జాతీయ వేదికపై జడ్పీహెచ్ కొత్తపల్లి నుంచి 9వ తరగతి చదువుతున్న ఎన్. అక్షయ, జడ్పీహెచ్ఎస్ చల్లూరు నుంచి 10వ తరగతి చదువుతున్న విష్ణు, టీజీఎంఎస్ గంగాధర నుంచి 9వ తరగతి చదువుతున్న, శ్రీవల్లి , జెడ్పీహెచ్ఎస్ ఘర్షకుర్తి నుంచి పదవ తరగతి చదువుతున్న రితిక తమ యొక్క టెడ్ టాక్స్ తో అందరిని ఆకట్టుకున్నారు. పారమిత విద్యాసంస్థల్లో 9వ తరగతి చదువుతున్న రితీష, 9వ తరగతి చదువుతున్న విజ్ఞత, ఎనిమిదవ తరగతి చదువుతున్న లాస్య,పదవ తరగతి చదువుతున్న అక్షత, 9వ తరగతి చదువుతున్న నిత్య 9వ తరగతి చదువుతున్న చైత్య లు ఆసక్తికరమైన అంశాలతో అనర్గళంగా మాట్లాడుతూ... సభికులందరినీ ఆశ్చర్యపరిచి, ఆలోచింప చేశారు. ప్రతి టాకు సభికులను ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అంతేకాకుండా ప్రతి టాక్ లో సమాజానికి ఒక మంచి సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ... పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటి వరకు వందకు పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ అంతర్జాతీయ వేదికపై చేసే టాక్స్ దేశంలో , రాష్ట్రంలో చాలామందిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన జిల్లా కలెక్టర్ పమేలాసత్పతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ... ఈ టెడ్ టాక్స్ కేవలం ఆంగ్ల భాష పట్టుత్వం గురించి కాదని విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడం , వేదికపై మాట్లాడడానికి ఉండే భయాన్ని తీసివేస్తూ తమ సందేశంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులను ఉత్తేజపరచడం ఈ టాక్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ టాక్స్ కు సహకరిస్తున్న డీఈవో కి, ఎంఈఓ లకి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు , ప్రభుత్వ యంత్రాంగానికి అందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ టాక్స్ ద్వారా కరీంనగర్ పేరు దేశ విదేశాలలో మారు మ్రోగుతున్నందుకు తనకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే నృత్య , సంగీత కార్యక్రమా లు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పారమిత పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పారమిత పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (జనం సాక్షి):** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తు లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ఆగస్టు 14వ తేదీలోగా పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. అలాగే లావుని భూముల సమస్యల వివరాలను 28వ తేదీ లోపు తాసిల్దార్ల నుండి సేకరించి కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని రకాల దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలని, భూభారతి రెవెన్యూ సంస్థ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తులను భూభారతి పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని తెలిపారు. పిఓటి మరియు లావుని పట్టా దరఖాస్తుదారులు అర్హులా కాదా అనే విషయాన్ని విచారణ చేయవలసిందిగా ఆదేశించారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం 36817 దరఖాస్తులను స్వీకరించగా వాటిలో 36703 దరఖాస్తులను ఇప్పటివరకు ఆన్లైన్ చేయడం జరిగిందని, 19759 దరఖాస్తులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, 9753 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని మిగతా వాటిని కూడా పరిష్కరిం చాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి, ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరింటిండెంట్లు, హెచ్ హెచ్ పిలు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) కలిసిన జీఎం బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ జూలై 25 (జనంసాక్షి) :** ఇటివల నూతనంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) గా నియమింతులైె రామగుండం ఏరియాకు వచ్చిన బి. వెంకన్నజాదవ్‌ని గోదావరిఖని లోని బంగ్లాస్ నందు శుక్రవారం ఏరియా జీఎం బండి వెంకటయ్య, అధికారులతో శాలువాతో సన్మానించి పూలబొకే అందించారు. అనంతరం వారు ఆర్జీ ఏరియా జనరల్ మేనేజర్లతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్, ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర రావు, ఏఎల్పీ జీఎం కె.నాగేశ్వర రావు, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.



## ముఖ్యమంత్రి పైఅనుచిత వాక్యలు చేయడం సరికాదు చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (జనం సాక్షి)** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవునిపల్లి పోలీసులకు వినతి పత్రం అందజేశారు. నేను అనగా గద్దం చంద్రశేఖర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి కామారెడ్డి నివాసిని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ని శుక్రవారం జరిగిన ప్రెస్ మీట్ లో భాగంగా పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎటువంటి ఆధారాలు లేకుండా అనుచితమైన ఆరోపణలు చేయడం జరిగింది ఇట్టి వ్యాఖ్యలు ముఖ్యమంత్రి పరువునకు భంగం కలగడమే గాక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మా యొక్క మనోభావాలకు తీవ్ర భంగం జరిగింది. కావున ప్రెస్ మీట్ తో అనుచిత వాక్యాలు చేసినా బయటికి కౌశిక్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మనవి అని,గద్దం చంద్రశేఖర్ రెడ్డి దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై భువనేశ్వర్ కి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్, పిడుగు మమత సాయిబాబా, తైబ సుల్తానా సలీం, రంగ రమేష్, అరవింద్ శ్రీకాంత్, కిరణ్, శ్రీను,యూత్ సభ్యులు, మున్నా, శశి పండు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలను అమ్ముతున్న
# శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం



◆ఎంఈఓ ఆఫీస్ పక్కనే అమ్మకాలు ◆పట్టుకున్న డివైఎఫ్ఐ నాయకులు
◆పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్



ఎల్లారెడ్డిపేట, జూలై 25,(జనంసాక్షి) : నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విద్యార్థులకు ఎంఈఓ ఆఫీస్ పక్కనే ఓ ఇంట్లో పుస్తకాలను పెట్టి అధిక ధరలకు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల సిబ్బందిని శుక్రవారం డివైఎఫ్ఐ విద్యార్థి నాయకులు మహేష్ ఆధ్వర్యంలో పట్టుకొని ఎంఈఓకు సమాచారం అందించగా ఎంఈఓ కృష్ణహరి పుస్తకాలను అమ్ముతున్న గదిని సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఒక గదిని అద్దెకు తీసుకొని తమ పాఠశాల పేరును పుస్తకాల పైన ముద్రించి, పుస్తకాలను దంపు చేసి విద్యార్థులకు వారే స్వయంగా అధిక ధరలకు అమ్ముతున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ అన్నారు. ఎంఈఓ ఆఫీసుకు కూత వేటు దూరంలో పుస్తకాలు అమ్ముతుండడం అధికారులకు ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. వెంటనే పుస్తకాల స్టోర్‌ను సీజ్ చేసి విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతూ ఆర్థికంగా నష్టానికి గురిచేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఆ గది ముందు కూర్చొని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికి శ్రీ చైతన్య పాఠశాల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని అన్నారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు మహేష్, సాయిచందు జిల్లా అధికారులను కోరారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

◆ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ◆ఓసిపి-3 ఉత్పత్తి ఉత్పాదకతపై అధికారులతో సమీక్షా సమావేశం



యైటింక్లయిన్ కాలనీ జూలై 25(జనంసాక్షి) : వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య అధికారులకు సూచించారు. శుక్రవారం ఓసిపి-3 ప్రాజెక్ట్ కార్యాలయంనందుఅధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారుఓసిపి-3 గనికి వార్షిక ఉత్పత్తి 95.02లక్షల టన్నులని జూలై మాసం వరకు 24.62లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని, సుమారు 70లక్షల టన్నుల ఉత్పత్తిని రోజు వారి లక్ష్యాన్ని నిర్ణయించుకుని సాధించాలన్నారు. భారీ యంత్రాల పని తీరు, విడి బాగాలు, పని స్థలాలు, అధికంగా కురుస్తున్న వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, వర్షాలు ఎక్కువగా పడుతున్న క్రమములో హాలేజి రోడ్ కాలువలు వర్షపు నీరు నిలువకుండా చూడాలని అధికారు లకు దిశా నిర్దేశం చేశారు. అలాగే వర్షాల వల్ల ఉత్పత్తికి, రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఓసీపీ-3 అధికారులు రోజువారి ఉత్పత్తిని సమీక్షించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, ఓసిపి-3 మేనేజర్ భారత్ కుమార్, సంక్షేమాధికారి అజీజ్, అన్నీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# అవయవ దానానికి ముందుకు రండి
## యువతకు సదాశయ పిలుపు

యైటింక్లయిన్ కాలనీ జూలై 25 (జనంసాక్షి) : మరణానంతరం మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు. శుక్రవారం ఆర్జీ-2 డివిజన్ లోని సేఫ్టీ మేనేజ్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు. మొదటగా ఇన్స్టిట్యూట్ డివైజియం జీవీఎం విజయ్ కుమార్ నేత్రదానానికి ముందుకు వచ్చిన వారిని అభినందించారు అలాగే శిక్షణ పొందిన 32మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టీ. శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, మారెల్లి రాజిరెడ్డి అభినందించారు.

### ఉప్పరపల్లి వాసికి డాక్టరేట్



సుల్తానాబాద్,జులై 25(జనంసాక్షి) : ఓదెల మండలం,ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వంగల సురేశ్ ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎఫెక్ట్ ఆఫ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ అండ్ కోర్ స్ట్రెంత్ ట్రైనింగ్ ఆఫ్ ఫిజికల్ అండ్ ఫిజియాలజీ వేరియబుల్స్ ఎమాంగ్ లాంగ్ అండ్ మిడిల్ డిస్టెన్స్ యూనివర్సిటీ లెవెల్ అథ్లెట్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లో పరిశోధన చేసినందుకు సురేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టా పొందారు. సురేష్ పీహెచ్డీ పట్టా పొందినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఈపీ ఆపరేటర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై శిక్షణ

యైటింక్లయిన్ కాలనీ జూలై 25 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని సింటార్స్ నందు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఈపి ఆపరేటర్లకు, ఎంవి డ్రైవర్లకు సేఫ్టీ పై రెండు రోజుల శిక్షణ కార్య క్రమానికి ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ సుంకర మధుసూదన్‌లు హాజరై ప్రారంభించి మాట్లాడారు. శుక్రవారం సింటార్స్ నందు జరిగిన శిక్షణ కార్యక్రమంలో సేఫ్టీ జీఎం మాట్లాడుతూ అంతర్గత రక్షణ భాగం ఐఎస్ఓ సింగరేణి వారిచే ఈ కార్యక్రమం సింగరేణిలోని అన్ని రీజియన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ముఖ్యంగా ఉపరితల గనుల్లో ఇతర డిపార్ట్మెంట్ స్టోర్స్, ఏరియా వర్క్‌షాప్, సిఎస్పిలలో పని చేస్తున్న ఈపి ఆపరేటర్లు ఎం.వి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ను అమలు చేయుట పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన ముందస్తు చర్యలు సిఓపి/ఎస్ఓపి లను అమలుపరచడం మొదలైన విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, అధికారుల సంఘం ప్రతినిధి సంజీవ్, డీజీఎం నిమ్ హుస్సైనీ, డీజీఎం (ఐఎస్ఓ) ఎస్ఎంటిసి జీవి. విజయ్ కుమార్ ఈపి ఆపరేటర్లు ఎం.వి డ్రైవర్ల తదితరులు పాల్గొన్నారు.




## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
# నీట్ మెడిసిన్, జేఈఈ, ఐఐటి ఫౌండేషన్ తరగతులను ప్రారంభించిన కలెక్టర్



ఎల్లారెడ్డిపేట, జూలై 25,(జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల ఏకలవ్య మెడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ మెడిసిన్, జేఈఈ, ఐఐటి ఫౌండేషన్ ఆన్‌లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ప్రతిరోజు ఈ పాఠ్యాంశాలను విద్యార్థులకు మంచిగా అర్థం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. దేశంలోని ప్రతిష్ఠాత్మక సంస్థలైన ఐఐటీలు, ఐఏఎంలు, ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది ఆ సంస్థలలో ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగిస్తారని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు కూడా అత్యంత నాణ్యమైన విద్య అందించే అవకాశం లభిస్తుందని అన్నారు. అందించే బోధనతో పాటు అదనంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఆన్‌లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యావేత్తలు, శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి విలువైన సూచనలను, బోధనను అందిస్తారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఇప్పటినుండే ముందు చూపుతో వ్యవహరించాలని మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ కోసం టిఫైబర్, బిఎస్ఎన్ఎల్ మరేదైనా అత్యధిక వేగం కనీసం 100 ఎంబిబిఎస్ వేగంతో ఉన్నటువంటి ఇంటర్నెట్ ల్యాండ్ కనెక్షన్‌ని ఏర్పాటు చేసుకోవాలని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పా ం ౯ ాలలకు ం సూచించారు. దీనికోసం సహకరించవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారి పి. ల క్ష్మి రా జ o ని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంట గది, ట్రైనింగ్ హాల్, స్టాక్ రూమ్‌లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కో ఆర్డినేటర్ రోజా, హెల్ప్ లైన్ సిబ్బంది, దుమాల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్, నాయకులు షేక్ గౌస్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ ఓబీసీ మహాసభ గోడ పోస్టర్ ఆవిష్కరణ

**సుల్తానాబాద్,జూలై 25(జనంసాక్షి) :**
మండలంలోని గర్రెపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ ఆధ్వర్యంలో, జాతీయ ఓబీసీ మహాసభ గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కన్న రమేష్ మాట్లాడుతూ అఖిల భారతీయ జాతీయ ఓబీసీ మహాసభ గోవాలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో గోవా యూనివర్సిటీ దగ్గర ఓబీసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్న ఓబీసీ మహాసభ విజయవంతం చేయాలని 42% బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో కేంద్రానికి తీర్మానం చేసి పంపిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్ చేస్తూ మరి ఈ యొక్క జాతీయ ఓబిసి మహాసభలో అనేక తీర్మానాలు బీసీల గురించి అనేక అంశాలుచర్చకు వస్తే మనకు ఇంకా మరింత బీసీ సమాజం పట్ల అవగాహనలో ప్రముఖులు, ఈ కార్యక్రమంలో సూచనలు చేస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో పడాల అజేయ్ గౌడ్ మాజీ సర్పంచ్, అసరి రాజయ్య మండల బీసీ సంఘం అధ్యక్షులు ,కుందేళ్ళ శ్రీనివాస్ జెట్టి దినేష్ ,మాదాసు శ్రీనివాస్, పొట్ల కుమార్, సంకరి సంపత్, పడాలశ్రీనివాస్,సూరంపల్లి సంపత్,కుందేళ్ళ కనకయ్య,జెట్టి మల్లయ్య. తిరుపతి,బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు

**- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, జూలై 25 (జనంసాక్షి) :**
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో, భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,పారిశుద్ధ్య పనులను పరిశీలించి పర్యావరణానికి ముప్పు కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులే ముద్దు..!అనే దిశగా పట్టణ ప్రజలు బట్ట సంచులను వాడాలని,తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ముందుకు సాగాలని పట్టణ ప్రజలకు కమిషనర్ తిప్పరాజు రమేష్ పిలుపునిచ్చారు.అందులోభాగంగా పెద్ద చెరువు వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను జెసిబి ద్వారా తొలగించి,పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాల్సిందిగా పట్టణ వాసులకు సూచించారు.అంతేకాకుండా, స్వచ్ఛ శుక్రవారం లో భాగంగా స్థానిక 11వ వార్డు శాస్త్రి నగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలు తమ తమ ఇళ్లలోని నిల్వ ఉన్న నీటిని ,ప్లాస్టిక్ వ్యర్థాలను తమ వంతుగా తొలగించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్‌తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు,వాట్ ఆఫీసర్ దివ్యభారతి,ఏఎన్ఎం,లు,శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిరుదు సుశీలను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,జూలై 25(జనంసాక్షి) :**
స్వర్గీయ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో గాయలకు గురై హైదరాబాదులోని,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరుదు సుశీలను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందని బిరుదు కృష్ణ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు, ఎమ్మెల్యే విజయరమణారావు వెంట మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్,పలువురు నాయకులు ఉన్నారు.



# సుల్తానాబాద్ లో కుక్కల, కోతుల బెడద

**◆చర్యలు తీసుకోవాలని ప్రజల విన్నపం**

**◆ కమిషనర్ గారు కుక్కల కోతుల బెడద నుండి కాపాడండి**

**సుల్తానాబాద్,జూలై 25(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ లో కుక్కల కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత కామణి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత కొంతకాలంగా సుల్తానాబాద్ మున్సిపల్ లోని అన్ని వార్డులలో కోతుల బెడదతోపాటు కుక్కల బెడద ఎక్కువైందని, కుక్కలు ప్రజల వెంటపడి కాటు వేస్తున్నాయని, కోతులు కూడా ఇండ్లలోకి ప్రవేశించి ఇంట్లో వస్తువులన్నీ ధ్వంసం చిందరవందరం చేయడమే కాకుండా వండుకున్న అన్నం పండ్లు ఇతర వస్తువులను ఎత్తుకొని పోవడమే కాకుండా, ప్రజల మీద పడి దారుణంగా దాడులు చేస్తున్నాయని అయినా కానీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమని కామని రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి సుల్తానాబాద్ మున్సిపల్ లోని అన్ని వార్డులలో ఉన్నటువంటి కోతుల కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని కోరారు.



## ఈనెల 28న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య చికిత్స శిబిరం

**◆ సద్వినియోగం చేసుకోవాలి**

**◆ లయన్ క్ల బ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు**



**సుల్తానాబాద్,జూలై 25(జనంసాక్షి) :** ఈనెల 28న మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు తెలిపారు.రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరానికి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు హాజరై,సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు తెలిపారు. కంటి చూపులో లోపాలు ఉంటే డాక్టర్లచే పరీక్షలు చేయించి, వారిలో మోతే బిందు(కంటిలో శుక్లాలు) ఉంటే వారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైతే వారిని రేకుర్తి ఆసుపత్రికి ఉచిత బస్సులో తీసుకువెళ్లి, ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు, కార్యదర్శి సుధీర్ రావు, కోశాధికారి తమ్మన వేణి సతీష్ కోరారు.



## ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ పెద్దపల్లి జిల్లా డివిజన్ కార్యవర్గాల ఎన్నిక

సుల్తానాబాద్,జూలై 25(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల పెద్దపల్లి జిల్లా, డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీ ఎస్ ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గసిగంటి ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూక్య గ్యాంగ్యా నాయక్, క్యాషియరగా పి. రవీందర్ లతో పాటు డివిజన్ అధ్యక్షులుగా కనుమల్ల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిపల్లి నరసయ్య, ఉపాధ్యక్షులుగా కాంపల్లి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేరుపట్ల నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా ఎం. ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం తో పాటు ఉద్యోగులకు అన్ని రకాల అండగా నిలుస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### లంచం డిమాండ్ చేసిన పారిశుద్ధ్య కార్మికులను

# విధుల నుంచి తొలగింపు..

**◆కలెక్టర్ కోయ శ్రీహర్ష**



గోదావరిఖని, జనంసాక్షి :
లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.(రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు,లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఔట్ సోర్సింగ్ పారిశుధ్య సిబ్బంది హనుమంతు, లావణ్యలను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

# ఆగస్టు 15నాటికి క్రిటికల్ కేర్ విభాగం పనులు పూర్తి చేయాలి..

## - రామగుండం నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**
(రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన క్రిటికల్ కేర్ విభాగం పనులను ఆగస్టు 15నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నూతన క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పరిశీలించి ఆగస్టు 15 వరకు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో గైనిక్ పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎస్.ఎన్.సి.యూ వార్డులను,ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ ఓపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని



నియమించామని రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో: భూ భారతి పెండింగ్ దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ నిర్ణీత సంఖ్యలో దరఖాస్తులను డిస్పోజ్ చేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ రాజు, తహసిల్దార్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## హజ్రత్ తాజుద్దీన్‌బాబా మందిరంలో ఉరుసు పండుగ..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక సప్తగిరికాలనీలోని హజ్రత్ తాజుద్దీన్‌బాబా మందిరంలో పవిత్రమైన హజ్రత్ తజుద్దీన్ బాబా దర్గా భక్తుల విశ్వాసానికి చిరునామాగా నిలుస్తోంది. కోరికలు తీర్చే దేవునిగా ఆయనపై భక్తులు అపారమైన భక్తిని ఉంచుతారు. ఎన్నో సాక్షాత్కారాలు, నెరవేరిన మొక్కులు ఈ దర్గాను మరింత పవిత్రతతో నింపాయి. శాంతి, నమ్మకం,ఆదరణకు నిలయమైన ఈ స్థలం ఉరుస్, ఇతర పండుగ సందర్భాల్లో వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ దర్గా భక్తి మార్గంలో ఉన్నవారికి ఆశాకిరణంగా నిలుస్తూ, అనేక ఆధ్యాత్మిక అనుభూతులను ప్రసాదిస్తుంది. అటువంటి మహాత్ముల పుణ్యక్షేత్రంలో ఇటీవల అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సేవా కార్యక్రమం భక్తుల మనసులను హత్తుకుంది. ఈ పుణ్యకార్యాన్ని చాంద్ పాషా-పటాన్ జాఖీర్ వారి కుటుంబ సభ్యులు భక్తి పూర్వకంగా నిర్వహించడం విశేషం. సేవా మనోభావం అందరి హృదయాలను హర్షిస్తూ, భక్తులలో ఆనందాన్ని నింపింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### టర్మినేట్ అయిన 43 మంది జూనియర్ మైనింగ్

# ఇంజినీర్ ట్రైనీ ఉద్యోగుల..

**పునర్నియామకానికి సింగరేణి యాజమాన్యం అంగీకారం..**

**డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘానికి..**

**యాజమాన్యానికి మధ్య కుదిరిన ఒప్పందం..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి



యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ విషయంపై గురువారం (24 వ తేదీ) హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీలు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 2024 సంవత్సరం నవంబర్‌లో జరిగిన డైరెక్టర్ పా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో ఛైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ పా స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షిక అంగీకారానికి రావడం జరిగింది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం జరిగింది. ఒప్పందం కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి సంస్థ తరపున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జీఎం సిపిపి ఎ.మనోహర్, జీఎం పర్సనల్ కవిత నాయుడు, హెచ్ ఓడి (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం తరపున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావు పాల్గొన్నారు.

**ఒప్పంద విశేషాలు:**
టర్మినేట్ అయి పునర్‌నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ సర్వీసు విషయాలు, ఓవర్ మెన్ సర్టిఫికేట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన వీరు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని ఉంటుంది.

# మల్కాపూర్‌లోని ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్‌ప్లాంట్‌కు..

## - వ్యర్థాలను తరలించిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్‌లు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మల్కాపూర్‌లోని ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్‌ప్లాంట్ (ఎఫ్ఎస్‌టిపి)కు తాము సేకరించిన వ్యర్థాలను తరలించిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకు ఒక ట్రిప్‌కు రూ.200 నగదు ప్రోత్సాహకం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ తెలిపారు. ప్లాంట్‌కు తరలించకుండా బయట ఎక్కడ పడవేసినా సదరు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహన నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. మలవ్యర్థాలను రీ సైకిలింగ్ చేయడానికై ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ పూర్తి స్థాయిలో పని చేయడానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహన నిర్వాహకులు సహకరించాలని కోరారు. పరిసరాలలో నిలువ ఉన్న నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ప్రజలకు అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం డివిజన్‌లలో డ్రై డే అండ్ ఫ్రై డే నిర్వహించి గోళాల్లో, పాత టైర్లలో, కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్‌పల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిలువ ఉన్న నీటిలో దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. దోమ కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్థానిక పల్లె దవాఖాన సందర్శించి జ్వర పీడితుల వివరాలను సేకరించారు. జ్వరపీడితులు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి తో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా పలు డివిజన్‌లలో పిచ్చిచెట్లు, పొదలు తొలగించారు. నిలువ ఉన్న నీటిలోఆయిల్ బాల్స్ వేశారు. ఫాగింగ్ చేశారు. ప్రజా మరుగు దొడ్లు పరిశుభ్రం చేశారు. టైల్ ఎండ్ ప్రాంతాల్లో త్రాగు నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. గోదావరిఖని బస్‌స్టాండ్ ఏరియా పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కిరణ్, మెప్మా సిఓ ఊర్మిళ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు,ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

